



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 180, పేజీలు - 08

శనివారం, నవంబర్ 9, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## పరుగులు పెట్టిస్తాం

### - ప్రధాని మోదీ వ్యాఖ్యలు



**ముంబై (ప్రశ్న న్యూస్)** మహారాష్ట్రలో ఎన్నికల వేడి రాజుకుంది. ప్రచారంలో ముఖ్య నేతలు హోరెత్తిస్తున్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ ప్రచారంలోకి దిగారు. ప్రత్యర్దుల పైన గురి పెట్టారు. రెండు కూటముల మధ్య సాగుతున్న ప్రధాన పోరులో గెలుపు కోసం శ్రమిస్తున్నారు. జమిలి ఎన్నికల ప్రచారం వేళ మహారాష్ట్రలో గెలుపు బీజేపీకి ప్రతిష్మాత్మకంగా మారింది. దీంతో, ప్రధాని మోదీ తన ప్రచార ప్రారంభ సభలోనే ఎంవీఏ కూటమి పైన విరుచుకుపడ్డారు. మహారాష్ట్ర భవిష్యత్ పైన కీలక హామీలు ఇచ్చారు. ప్రధాని మోదీ ధులేలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మహా వికాస్ అఘాడీ పైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం కుర్చీ కోసం విపక్ష కూటమిలో నేతలు మల్లగుల్లాలు పడుతున్నారని విమర్శించారు. ఎంవీఏ చక్రాలు, బ్రేకుల్లేని బండిగా పోల్చారు. తప్పుడు పాలన, ప్రజలను దోపిడీ చేయడమే ఆ కూటమి ప్రధాన ఉద్దేశమని అన్నారు. దేశంలోని ప్రజల మధ్య విభజన తేవటమే కాంగ్రెస్ ప్రధాన అజెండా అని మండిపడ్డారు. మతపరమైన సంస్థలతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్ర దేశ విభజన దిశగా తీసుకెళ్తున్నారంటూ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీలకు చెందిన వారిని ఒకరి పైకి మరొకరిని రెచ్చగొడుతుందని మోదీ

2లో..

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల తూటాల పేలుళ్లు

## ఆటంబాంబులు పేలుతాయా..?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో దీపావళి ముగిసినా బాంబుల మోత మోగుతోంది. ఇటీవలే పండుగ సందర్భంగా ప్రజలందరూ టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొన్న సంగతి తెలిసిందే. అయితే, దీపావళి ముగిసినా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై మరొకరు పొలిటికల్ బాంబులు విసురుకోవడం విశేషం. గులాబీ నేతల అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలు అంటుంటే చేస్తే చేసుకోండి మేం సిద్దమే అని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసురుతున్నారు.

### ఆటంబాంబు పేలేనా?

తెలంగాణలో ఆటంబాంబులు పేలనున్నాయా దీపావళికి ముందే పేలతాయని చెప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో దఫా త్వరలోనే ఆటంబాంబులు పేలతాయని నర్మగర్భంగా చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహా కొందరు బీఆర్ఎస్ నేతలు జెట్కలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ నేతలు పదే పదే చెప్తున్నారు. అందుకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరగాన బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రధాన నిర్ణయాలపై సమీక్ష చేపట్టారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటు, నిధుల వినియోగం, విద్యుత్ కొనుగోళ్లు, ధరణి పేరుతో భూముల డిజిటలైజేషన్ ప్రక్రియ ఇలా పలు అంశాలపై రేవంత్ సర్కార్ విచారణ చేపట్టింది. కొన్నింటిపై ప్రత్యేక కమిషన్లు, కమిటీలు వేసి విచారణ చేస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మంత్రులు, ముఖ్య నేతలు కేసీఆర్, కేటీఆర్ సహా గులాబీ ముఖ్య నేతలంతా జైలుకు వెళ్లడం ఖాయమని బహిరంగ ప్రకటనలు చేస్తూ వచ్చారు. అయితే, తాజాగా దీపావళి ముందు కాంగ్రెస్ సర్కార్‌లోని కీలక మంత్రి పొంగులేటి త్వరలోనే గులాబీ నేతలు జైలుకు వెళ్లడం ఖాయమని బాంబు పేల్చారు. దీంతో తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. పండుగ తర్వాత ఏం బాంబులు పేలలేదంటూ అటు బీఆర్ఎస్ నేతలు, మీడియా ప్రశ్నించండతో పాటు , సోషల్ మీడియాలో ట్రోల్స్ వంటివి సాగాయి. తాజాగా మళ్లీ తప్పు చేసిన వారి అరెస్టు తప్పదని, ఇవీ మామూలు బాంబులు కావని ఆటంబాంబులు అని మంత్రి పొంగులేటి చెప్పడంతో ఇక గులాబీ నేతలు అరెస్టులు తప్పవన్న ప్రచారం విరివిగా సాగుతోంది. అందులోనూ మాజీ మంత్రి కేటీఆర్‌ను కార్ రేస్ వ్యవహారంలో అరెస్టు చేస్తారన్న ఊహాగానాలు పెద్ద ఎత్తున సోషల్ మీడియాలోను, ప్రధాన మీడియాలోను సాగుతున్నాయి. ఇటీవలే ఏసీబీ అధికారులు మాజీ మంత్రి కేటీఆర్ అరెస్టుకు అనుమతి కోరుతూ తెలంగాణ గవర్నర్‌ను కలిశారన్న వార్తలు వినవస్తున్నాయి. అయితే మంత్రి పొంగులేటి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి విసిరిన రాజకీయ ఆటం బాంబు ఎప్పుడు పేలుతుందా అన్న ఉత్కంఠ ఇప్పుడు సర్వత్రా నెలకొంది.

### కేటీఆర్ మాటల తూటాలు

ఇదిలా ఉంటే తన అరెస్టు విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విసిరిన పొలిటికల్ బాంబుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన మాటల తూటాలను వదిలారు. కార్ రేస్ వ్యవహారంలో పురపాలక శాఖ మంత్రిగా తాను ఎలాంటి తప్పు చేయలేదని, హైదరాబాద్‌లో కార్ రేస్ నిర్వహించకుండా తెలంగాణాకు సీఎం రేవంత్ రెడ్డినే అన్యాయం చేశారని పొలిటికల్‌గా కేటీఆర్ ఫైర్ అయ్యారు. తాను ఎలాంటి తప్పు చేయకున్నా రాజకీయ ఉద్దేశంతో జైలుకు పంపితే హ్యాపీగా వెళ్లొస్తానని, 2 నెలల పాటు జైల్లో వేసినా అక్కడ ఏం చేయాలో ముందుగానే ప్రిపేర్ అయినట్లు, అందుకు తగ్గట్టుగా తాను టైం టేబుల్ తయారు చేసుకున్నట్లు కేటీఆర్ మీడియా సమావేశంలో చెప్పడం విశేషం. ఓ రకంగా చెప్పాలంటే కేటీఆర్ సైతం మానసికంగా ఇందుకు సిద్దం అయినట్లు తన మాటల ద్వారా తెలుస్తోంది.


### రాజకీయాలు మారనున్నాయా..?

ఏపీ రాజకీయాల్లో గత పదేళ్లుగా రాజకీయ నేతల అరెస్టులు, జైలుకెళ్లడం చూశాం. పార్టీలు, కార్యకర్తల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఊళ్లకు ఊళ్లే పార్టీలకు అనుగుణంగా నిట్టనిలువుగా చీలిపోయిన పరిస్థితులు కనిపిస్తాయి. సోషల్ మీడియాలో పార్టీల వార్ సంగతి ఇక సరే సరి. సర్పంచ్ ఎన్నికల నుంచి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు రెండు ప్రధాన పార్టీ మద్దతుదారుల మధ్య యుద్ధాలే సాగుతున్న పరిస్థితి కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలు జీవితం గడిపారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితం గడిపారు. అయితే పై రెండు రాజకీయ ప్రేరేపితమే అన్న విమర్శలు ఉన్నాయి. ఈ కేసుల్లో ఎంతో కొంత వాస్తవాలు ఉన్నాయి. అయితే కోర్టు తీర్పు ఇచ్చే వరకు టెక్నికల్ గా నిందితులు అనాలే తప్ప నేరస్థులని ఎవరినీ అనడానికి లేదు. కానీ రాజకీయ నేతలు కోర్టు కేసుల్లో ఇరుక్కున్నా, జైలు జీవితం గడిపినా నైతికంగా ప్రజల ముందు పలుచన కాక తప్పదు. అయితే కాంగ్రెస్ నేతల అరెస్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఇక ఇప్పుడు తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ తరహా రాజకీయాలకు తెరలేస్తుందా అన్న చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సాగుతోంది. జగన్మోహన్ రెడ్డి అక్రమాస్థుల ఆర్జన కేసులో జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఆయన సీఎం అయ్యాక టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును జగన్ స్కిల్ డెవలప్మెంట్ కేసులో జైల్లో పెట్టారు.

ఇప్పుడు చంద్రబాబు సైతం ఏపీలో జగన్ పాలన నిర్ణయాలపైన సమీక్ష జరుపుతున్నారు. ఇక రాజకీయ నాయకులను పాలనా నిర్ణయాల పై జైలుకు పంపడం ఏపీలో షూరూ అయింది. అదే రీతిలో తెలంగాణలో ఇప్పుడు రేవంత్ సర్కార్ కేసీఆర్ పాలన నిర్ణయాలపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. ఏపీలో ఎన్నికలు ఉన్నా లేకున్నా అక్కడ టీడీపీ- వైఎస్ఆర్సీపీ నేతల నుండి కార్యకర్తల వరకు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య ఇదే రీతిలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ కార రాజకీయాలు ఏలాంటి రాజకీయ వాతావరణం సృష్టిస్తుందో ప్రస్తుతం చూస్తూనే ఉన్నాం. రానున్న రోజుల్లో ఇది ఏ మలుపులు తీసుకుంటుందో అన్న ఆందోళన ప్రజాస్వామిక వాదుల్లో నెలకొంది.

# ప్రతీ ఇంటికి జీపీఎస్

### - ఏపీవాసులకు సూపర్ న్యూస్ - పుట్టిన ప్రతీ బిడ్డకు ఆధార్
### - ఈ నెలాఖరు నాటికి అందుబాటులోకి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో మెటా ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే ఈ నెలాఖరుకల్లా వంద రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ విషయాన్ని ఐటీ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు రియల్ టైమ్ గవర్నెన్స్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న నారా లోకేష్, వాట్సాప్ ద్వారా పౌరసేవల విషయాన్ని

2లో..

## ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు

### - అమిత్ షా కీలక ప్రకటన



2లో..

## మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే
# తొక్కుకుంటూ వెళ్తాం

### - శివయ్య సాక్షిగా సంకల్పం

- మూసీ పరీవాహక ప్రాంతంలో పరిస్థితి దారుణంగా ఉందన్న సీఎం
- మూసీ వల్ల పరిస్థితి అణుబాంబు ప్రాంతం కంటే దారుణంగా ఉందని వ్యాఖ్య
- నకిలీ బీజేపీ నేతలు అంటూ ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తన పుట్టిన రోజు సందర్భంగా మొదలుపెట్టిన మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేడు మొదలుపెట్టిన పాదయాత్ర కేవలం ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా జనవరిలో ఉందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. జనవరి మొదటివారంలో వాడపల్లి నుంచి పాదయాత్ర చేయనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. చార్మినార్ వద్ద లక్షల మంది సమక్షంలో మూసీ పునరుజీవ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డం వచ్చినా బుల్డోజర్లు ఎక్కించి తొక్కించుకుంటూ వెళ్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ సంచలన కామెంట్లు చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన రేవంత్ రెడ్డి అనంతరం ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం సంగెం గ్రామంలో మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రను మొదలు పెట్టి భీమలింగం, ధర్మారెడ్డిపల్లి కెనాల్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు

2లో..

## అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే
# రాజీనామా చేయాలి

### - జగన్, వైసీపీ ఎమ్మెల్యేలకు షర్మిల డిమాండ్



2లో..

# యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్ట

- యాదగిరిగుట్టకు సంబంధించి కీలక నిర్ణయాలు
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు
- గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్న సీఎం

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రోశ్చరణలతో రేవంత్ రెడ్డు కుటుంబానికి స్వామివారి ఆశీర్వాదంతో పాటు ప్రసాదం అందించారు. అనంతరం ఆలయ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై, పెండింగ్ పనులపై అధికారులతో

2లో..



## కేసీఆర్ కాలిగోటికి కూడా
# రేవంత్ రెడ్డి సరిపోడు

### - రేవంత్ తప్పు మీద తప్పు చేస్తున్నారని హరీశ్ మండిపాటు



2లో..

## సమగ్ర కుటుంబ సర్వే పేరుతో
# సైబర్ మోసాలు

### - తెలంగాణా ప్రజలకు తీవ్ర హెచ్చరిక

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సైబర్ నేరాలు ఇప్పుడు పోలీస్ వ్యవస్థకు పెద్ద సవాల్ ను విసురుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా సైబర్ ఫ్రాడ్స్ పెరిగిపోయాయి. సైబర్ మోసగాళ్లు ఎప్పుడు ఏ విధంగా ఎవరిని మోసం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు మోసం చేయడంలో అప్డేట్ అవుతూ వస్తున్న సైబర్ నేరగాళ్లు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటూ నేరాలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ



సర్వే కొనసాగుతుంది. ఇక దీనిని కూడా వదిలిపెట్టకుండా సైబర్ నేరానికి తెర తీశారు సైబర్ నేరగాళ్లు. సమగ్ర కుటుంబ

2లో..

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల
# పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి సర్కారు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత కే కేశవరావు సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు శు క్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవల ఉద్యోగులు జేఏసీ నేతలు, ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేబినెట్ సబ్ కమిటీ వేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుపై తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి

2లో..

# పరుగులు పెట్టిస్తాం

ధ్వజమెత్తారు. ప్రజలంతా ఐకమత్యంతో బలంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐకమత్యమే మహాబలమని చెప్పకొచ్చాని మోదీ అదే అందర్నీ ఏకతాటిపై ఉంచుతుందని వివరించారు. మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రధాని ప్రశంసించారు. తిరిగి ఇదే ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి పనులు ముందుకు దుసుకువెళ్తాయని చెప్పారు. మహాయుతి కూటమిలోని ప్రతి అభ్యర్థికి ప్రజల ఆశీస్సులు కావాలని, గత 2.5 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు తాను భరోసాగా నిలుస్తానని అన్నారు. వచ్చే అయిదేళ్ల కాలంలో మహారాష్ట్రలో అభివృద్ధిని సరికొత్త పుంతలు తొక్కిస్తామని వాగ్దానం చేశారు. మహిళా సాధికారతతోనే 'వికసిత్ భారత్' సాధ్యమని మరోసారి ప్రధాని స్పష్టం చేశారు. మహిళా ప్రగతితోనే సమాజం పురోగమనిస్తుందని, మహిళా సాధికారతకు ఉన్న అవరోధాలన్నీ తాను తొలగించానని, కేంద్ర విజన్‌ను మహాయుతి ప్రభుత్వం పరిపుష్టం చేస్తుందని చెప్పారు. లడ్కీ బహన్ యోజనను ఆపేందుకు విపక్షాలు కోర్టులు కూడా వెళ్లారని, వాళ్లకు అధికారం ఇస్తే ఆ స్కీమ్‌ను ఆపేస్తారని అన్నారు. ఎంవీఏ పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రతీ ఇంటికి జీపీఎస్

సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. వాట్సాప్ ద్వారా నవంబర్ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ వివరించారు. వచ్చే మూడు నెలల్లో క్యూఆర్ కోడ్ ద్వారా విద్యార్థులు తమ సర్టిఫికేట్లు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ ద్వారా పౌరసేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఈ విధానంపైనా ప్రజలకు, అధికారులకు అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు నారా లోకేష్‌కు సూచించారు. మరోవైపు ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డేటా ఇంటిగ్రేషన్ పనుల పురోగతిని చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయన్న అధికారులు 128 విభాగాధిపతుల వద్ద నుంచి 500 టీబీల డాటా లభ్యమవుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో రియల్ టైమ్ డేటా అందించే ఏకైక వనరుగా ఆర్టీజీ పనిచేయాలన్న చంద్రబాబు అన్ని విభాగాల్లోని సమాచారాన్ని అనుసంధానం చేసి, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అన్ని గృహాలను జీపీఎస్ ద్వారా అనుసంధానం చేయాలని పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పనిసరిగా మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఆధార్ కార్డు లేకుండా ఉండొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు.

## ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు

ముంబై (ప్రశ్న న్యూస్) జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు. ఆర్టికల్ 370 అంశంపై జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో ఈరోజు అధికార ఎన్సీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య తోపులాట జరిగింది. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం గందరగోళం మధ్యే అసెంబ్లీలో ఆమోదించింది. ఈ నేపథ్యంలో అమిత్ షా స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న అమిత్ షా మాట్లాడుతూ నేను శివాజీ పుట్టిన మహారాష్ట్ర గడ్డమీది నుంచి చెబుతున్నాను నాలుగు తరాలు వచ్చినా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువచ్చే ప్రసక్తి లేదన్నారు. కశ్మీర్ ఇండియాలో భాగం కాదు అనేలా ఆర్టికల్ 370 ఉందని మండిపడ్డారు. ఆర్టికల్ 370 రద్దు తమ ప్రభుత్వ ఘనవిజయం అని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దు జమ్ము కశ్మీర్ అభివృద్ధికి దోహదపడిందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలతో సంబంధాలు మెరుగుపడటానికి దారి తీసిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో శాంతి నెలకొందన్నారు. వేర్పాటువాద పార్టీలతో కాంగ్రెస్ పార్టీ జత కట్టడంపై ఆయన నిప్పులు చెరిగారు.

# అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే రాజీనామా చేయాలి

అమరావతి (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైఎస్ఆర్‌సీప చీఫ్ జగన్ తీసుకున్న నిర్ణయంపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేని వారు రాజీనామా చేయాలన్నారు. జగన్ అయినా ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలని విజయవాడలో డిమాండ్ చేశారు.

### - అసెంబ్లీకి వెళ్లడం లేదని ప్రకటించిన జగన్

అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదని ఆ హెూదా లేకపోవడం వల్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని వైసీపీ చీఫ్ జగన్ అంటున్నారు. అందువల్ల అసెంబ్లీకి వెళ్లినా ప్రయోజనం ఉండదని అందుకే తాము వెళ్లబోవడం లేదన్నారు. మీడియానే మాకు స్పీకర్ అని మీడియా ముదే తాము తమ వాదన వినిపిస్తామని జగన్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నంత సేపు తాము తమ వాదన మీడియా ముందు వినిపిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా ఆయనను ప్రధాన ప్రతిపక్ష నేతగా అర్హత సాధించలేదు. సంప్రదాయంగా పది శాతం అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న వారికి ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇస్తారు. రెండు కన్నా ఎక్కువ పార్టీలు అలా గెల్చుకుని ఉంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్న వారికి ఇస్తారు.

### - ప్రధాన ప్రతిపక్ష నేత ఇవ్వలేదని జగన్ అసంతృప్తి

వైసీపీకి పది శాతం అసెంబ్లీ సీట్లు రాకపోవడంతో ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా సాంకేతికరంగా రాలేదు. అయితే స్పీకర్ విచక్షణాధికారం ప్రకారం ఇవ్వొచ్చు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు వైఎస్ జగన్ తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వడం లేదని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై విచారణ వాయిదా పడింది. మాములుగా అయితే ఆయన వైసీపీ పక్ష నేత జగనేనని ఆయనతి ప్రతిపక్ష పార్టీనే కాబట్టి ప్రతిపక్ష నేతేనని కాదని ఎవరూ అనడం లేదని అంటున్నారు.

### - ఐదేళ్లూ అసెంబ్లీకి హాజరు కారా.?

అసెంబ్లీలో ఎన్డీఏ కూటమితో పాటు ఒక్క వైసీపీ మాత్రమే ఉంది. అందుకే మాట్లాడేందుకు సమయం వస్తుందని జగన్ అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా ఆహ్వానిస్తున్నారు. కానీ గత అసెంబ్లీలో జరిగిన పరిణామాలను బట్టి అసెంబ్లీకి హాజరైతే తమనూ అవమానిస్తారని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. జగన్ హాజరు కాకపోతే ఎమ్మెల్యేలను అయినా పంపితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని కొంత మంది వాదిస్తున్నారు. కానీ జగన మాత్రం అసెంబ్లీకి హాజరయ్యేది లేదని చెబుతున్నారు. బహుశా ఐదేళ్ల పాటు వారు హాజరు కాకపోతే నిబంధనల ప్రకారం వరుసగా మూడు సెషన్లకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం స్పీకర్ కు ఉంటుంది.

## అన్న క్యాంటిన్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన

# ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట :** నరసరావుపేట పట్టణంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సత్తెనపల్లి రోడ్డులోని కోడెల స్టేడియం వద్ద గల అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్యాంటీన్లో పని చేస్తున్న ఉద్యోగుల వద్ద నుంచి ఆహార సరఫరా వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పరిసరాలను కూడా పరిశు భ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్ట

రేవంత్ రెడ్డి చర్చించారు. ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. మరోవైపు గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని గుర్తుచేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇక నుంచి కూడా కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో భక్తుల్లో సంతోషం నెలకొంది. గతంలో గుట్టపై నిద్ర చేస్తే సకల బాధలు పోతాయని నమ్మే భక్తులకు ఆ నిద్ర మొక్కులు చెల్లించుకునే సువర్ణావకాశం మళ్లీ కలగనుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తే భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆలయ అభివృద్ధి కూడా టీటీడీ స్థాయిలో జరిగే అవకాశం ఉంటుందని ఆకాంక్షిస్తున్నారు.

## మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం

2.5 కిలోమీటర్ల మేర తన పాదయాత్రను కొనసాగించారు. మూసీలోని భీమలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రేవంత్ రెడ్డి.. అనంతరం బోటులో కాస్త దూరం ప్రయాణించి మూసీ ప్రవాహాన్ని, నీటి దుస్థితిని పరిశీలించారు. అనంతరం నాగిరెడ్డిపల్లిలో నిర్వహించిన సభలో రైతులు, ముదిరాజ్‌లు, గౌడులు తెలిపిన సమస్యలను విన్నారు. అనంతరం ప్రసంగించిన రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ అణుబాంబు కంటే ప్రమాదంగా మారబోతోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. సమాజంలో చాలా మంది దుర్మార్గులు ఉంటారని అందులో బీఆర్ఎస్ ముందు ఉంటుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని అందులో రూ.25 వేల కోట్లు రేవంత్ రెడ్డి దోచుకుంటున్నాడని కొందరు ఆరోపిస్తున్నారని చెప్పుకొచ్చారు. తాను దోచుకోవాలని అనుకుంటే నల్గొండ ప్రజలు సొమ్ము అవసరమా ధరణిలో కోకాపేటపై ఫోకస్ పెడితే 50 కోట్ల భూమి కబ్జా చేయరాదా అంటూ కీలక కామెంట్లు చేశారు. మరోవైపు బీజేపీ నేతలపై కూడా ఘాటు విమర్శలు చేశారు రేవంత్ రెడ్డి. పీఎం నరేంద్ర మోదీ గుజరాత్‌లో సబర్మతి నదిని, గంగా నదిని ప్రక్షాళన చేస్తుంటే గొప్పగా పొగిడారని అదే తెలంగాణలో మూసీని బాగు చేసుకుంటే రకరకాల విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే కేటీఆర్, హరీష్ రావుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి. బుల్డోజర్‌లకు అడ్డం పడుకుంటామని కొందరు అంటున్నారని "ఎవరు అడ్డం వస్తారో రండి, ఎంతో మంది వస్తారో రండి, మీ జాతి మొత్తాన్ని తెచ్చుకున్నా సరే అందరినీ బుల్డోజర్ ఎక్కించి తొక్కిస్తా" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు."ధైర్యం ఉంటే తేదీ చెప్పండి, మా వెంకన్న నీ బుల్డోజర్ ఎక్కిస్తా మా మందుల సామ్యూల్‌తో జెండా ఊపిస్తా ఎంత మంది వచ్చి అడ్డం పంటారో పండుకోండి ఎక్కించి తొక్కిస్తా రండి" అంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మీద కూడా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. ఎంత మంది అడ్డొచ్చిన తొక్కుకుంటూ వెళ్లి మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని శివయ్య సాక్షిగా సంకల్పం తీసుకుంటున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. భీమలింగం శివయ్యకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. 30 రోజుల్లో ప్రాజెక్టు డిసైన్ పూర్తి అవుతుందని వాడపల్లి నుంచి చార్మినార్ వరకు పాదయాత్ర చేస్తానని తెలిపిన రేవంత్ రెడ్డి.. హరీష్, కేటీఆర్ తనతో కలిసి రావాలని డిమాండ్ చేశారు. జనవరి మొదటి వారంలో పాదయాత్ర చేస్తానని తెలిపారు. నేటి యాత్ర కేవలం ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా జనవరిలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం దొనరగ బట్టము కట్టిన వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!' అంటూ పద్యాన్ని కూడా రాసుకొచ్చారు. ఇది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పుమీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్నారని, ఆయన తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నీ పుట్టిన రోజు నాడు తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదన్నారు. మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని, నీ వంకర బుద్ధి మారదని అన్నారు. నీలాగా చిల్లరగా మేం మాట్లాడలేమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. నీ దోపిడీని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మానుకొని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. నిరంకుశత్వాన్ని మానుకొని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సైబర్ మోసాలు

సర్వే పేరుతో ఒక ఫ్రాడ్ లింకును సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సమగ్ర కుటుంబ సర్వే లింక్ పేరుతో ఓ లింక్ ని పెట్టి అందులో డేటా ఇస్తే సరిపోతుందని లింక్స్ పంపుతున్నారు.
ఇక పొరపాటున ఎవరైనా ఆ లింకు క్లిక్ చేస్తే మీ అకౌంట్స్ సైబర్ నేరగాళ్లు ఖాళీ చేస్తారని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ ఫోర్స్ పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఎటువంటి లింకులు తయారు చేయలేదని ఆన్లైన్లో ఈ సర్వే జరగదని ప్రజలకు చెబుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులే నేరుగా ఇంటికి వచ్చి సర్వే చేస్తారని, లింక్స్ పంపించి అందులో డేటా నమోదు చేయమని ప్రభుత్వం అడగదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది. పొరపాటున కూడా ఎవరూ సమగ్ర కుటుంబ సర్వే పేరుతో పంపించే లింకులను ఓపెన్ చేయొద్దని అధికారులు చెబుతున్నారు. ఇక సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఎటువంటి ఫోన్ కాల్స్ రావని ఎటువంటి ఓటీపీలు అడగరని అంటున్నారు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే పొరపాటున కూడా ఓటీపీలు చెప్పొద్దని హెచ్చరిస్తున్నారు. సైబర్ నేరాలను కట్టడి చేయడం లో తమ బాధ్యత ఎంత ఉందో అప్రమత్తంగా వ్యవహరించడంలో ప్రజల బాధ్యత కూడా అంతే ఉంటుందని చెబుతున్నారు. సైబర్ నేరాల కట్టడిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ

శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం కరవు భత్యం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. డీఏ పెంపు 2022 జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై 1 నుంచి 2024, అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జయ చేయనున్నారు.

2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేస్తారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ఆలయాలపై దాడులు చేస్తే

# ప్రతి దాడికి సిద్ధంగా ఉండండి

### - (బీజేవైఎం) పులకల్ మండల అధ్యక్షులు కుమ్మరి మహేందర్‌లి





**సంగారెడ్డి జిల్లా. భారత్ జయహెూ** తెలంగాణలో హిందూ ఆలయాలపై రోజు రోజుకు దాడులు పెరిగి పెరిగిపోయాయని వాటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్య చెందిందని (బీజేవైఎం) పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి మహేందర్ అన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి హిందూ వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తుందని అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ, సదాశివపేట్ లో వినాయకుని, షంషాబాద్ లో నవగ్రహ విగ్రహాలు ద్వంసం చేయబడ్డాయి. ఆలయాలపై దాడులు చేసిన దుండగులు. సీసీ కెమెరాలో పట్టుబడితే వారికి మతిస్థిమితం లేదని. ఈ ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతాల ప్రార్థనా మందిరాలపై ఆ పిచ్చి వారు ఎందుకు దాడులు చేయడం లేదని. కేవలం హిందూ ఆలయాల పైన. మాత్రమే దాడులు చేస్తున్నారని. ఇది ఇలాగే కొనసాగితే ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

## రూల్స్ మధ్యలో మార్చడానికి లేదు

ముగుస్తుందని తెలిపింది. ముందస్తుగానే మధ్యలో నిబంధనలు మార్చొచ్చని నోటిఫికేషన్‌లో స్పష్టంగా చెబితేనే దానికి అనుగుణంగా మార్పులు చేయవచ్చని వెల్లడించింది. అలాకాని పక్షంలో రూల్స్ మార్చే అవకాశమే లేదని కుండబద్దలు కొట్టింది. 'ఎంపిక జాబితాలో అభ్యర్థి పేరు ఉన్నా ఉద్యోగానికి ఎలాంటి సంపూర్ణ హక్కు ఉండదు. ఖాళీ ఉంటే, ఎంపిక చేసిన జోన్‌లోని అభ్యర్థులకు నియమాకాన్ని ప్రభుత్వం తిరస్కరించరాదు' అని వివరించింది. ఏదైనా రిక్రూట్‌మెంట్ విధానంలో ఉద్యోగానికి సరిపోయే ఉత్తమ ప్రమాణాల రూపొందించే నిర్ణయం సదరు విభాగానికి ఉంటుందని బెంచ్ పేర్కొంది.

## రహదారి సౌకర్యం లేక

# మార్గ మధ్యలో ప్రసవం

### - జట్టు కట్టుకొని మోసుకెళ్లిన గ్రామస్థులు
### - తల్లి, బిడ్డ సురక్షితం
### - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని పినపాక మండలం టి.కొత్తగూడెం గ్రామపంచాయతీ లోని ఉమేష్ చంద్ర నగర్ లో వలస గిరిజనులైన మావిడి అనిత కి ఒక్కసారిగా పురిటి నొప్పులు వచ్చాయి.. రహదారి సరిగా లేని గ్రామం కావడంతో గ్రామస్థులు జట్టి కట్టుకుని మోసుకుని జానంపేట ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరారు కానీ మార్గమధ్యంలో నొప్పులు బాగా రావటంతో అనిత అక్కడే ప్రసవించింది.. మగ బిడ్డ జన్మిచాడు.. దుగినేపల్లి గ్రామ రహదారికి వచ్చాక 102 కి కాల్ చేసి తల్లి,బిడ్డను ఆసుపత్రికి తరలించారు.. తల్లి,బిడ్డకి ఎటువంటి ప్రమాదం లేదని ప్రథమ చికిత్స చేసి వైద్యులు ఇంటికి పంపించారు.. ఏది ఏమైనా పాలకుల నిర్లక్ష్యం పేదలకు శాపం గా మారే అవకాశం లేకపోలేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. నియోజకవర్గ కేంద్ర మండలంలో రహదారి సౌకర్యం లేదంటే మరి అభివృద్ధి ఎలా ఉందో ఈ సంఘటన దర్పం పడుతుందని ఇకనైనా ప్రజా ప్రతినిధులు రహదారులపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు..

# ఆ పనులు చేయలేను..సారీ

**హుస్నాబాద్** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ఆర్టీసీ కార్మికులు, ఉపాధ్యాయులు బదిలీలు ఇతర పనుల కోసం నా వద్దకు రావద్దు. ఆర్టీసీకి సంబంధించిన మంత్రి నైనా ఆర్టీసీ కార్మికుల బదిలీలు ఇతర పనుల విషయమై నేనేమీ చేయలేను. బదిలీల కోసమే కొన్ని వందల, వేల మంది ఉపాధ్యాయులు వస్తున్నారు. ఈ రెండు పనుల విషయమై నా పై ఒత్తిడి తేవద్దు, ఈ రెండు పనులు తప్ప మిగతా అభివృద్ధి పనులు ఏమైనా చేస్తానని అన్నారు.

## డీఎంహెచ్వో కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**నెల్లూరు** నెల్లూరు నగరంలోని డిఎంహెచ్వో కార్యాలయం సమీపంలోని పాత భవనం లో మంటలు చెలరేగాయి. మలేరియా నివారణ లో భాగంగా దోమల నివారణ కు వాడే ఆయిల్ బ్యారెల్స్ దగ్ధం అయ్యాయి. కొందరు ఆకతాయిలు వేసిన మంటలు వల్ల అగ్నిప్రమాదం సంభవించి ఉండొచ్చని ఫైర్ సిబ్బంది అనుమానం వ్యక్తం చేసారు. సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు.

## మహేశ్వరంలో కరెంట్ కొరత

# లేకుండా చూడాలి

### - విద్యుత్ అధికారులతో కేఎల్ఆర్ చర్చ

**మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీ సహా ఏఈలు దపూర్వకంగా లక్ష్మారెడ్డిని కలిశారు.

ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ.... ట్రాన్స్ఫార్మర్ల కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైన కరెంటు సామగ్రి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్ (20 ఏళ్ల పాటు) విద్యుత్ అవసరాలకు దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ఏర్పట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆగని ధాన్యం కొనుగోళ్ల రచ్చ

**నిజామాబాద్ :** తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల రచ్చ నడుస్తోంది. కొంటున్నామని ప్రభుత్వం.. రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని ప్రతిపక్షం మాటకు మాటతో డైలాగ్‌వార్‌కు దిగుతున్నాయి. వాస్తవానికి ధాన్యం కొనుగోళ్లు మాత్రం ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికే సగానికిపైగా వడ్లు ప్రైవేటుకు అమ్ముకున్నారు రైతులు. సెంటర్లు ఏర్పాటు చేశారే కానీ ఎక్కడా సరిగ్గా కొనుగోళ్లు జరగడం లేదు. దీనికి ప్రధాన కారణం మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ముందుకు రావడం లేదట. మిల్లర్లు చేతులెత్తేయడానికి ప్రభుత్వ పాలసీనే ప్రధాన కారణమంటున్నారు. ఈసారి ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీ స్కీమ్ పెట్టింది ప్రభుత్వం. మిల్లర్లు 5 నుంచి 20 శాతం వరకు బ్యాంకు గ్యారెంటీని ఇవ్వాలని చెప్పింది. ఏదో విధంగా బ్యాంకు గ్యారెంటీ ఇద్దామనుకున్నా..మరో కండిషన్‌కు మాత్రం మిల్లర్లు ఒప్పుకోవడం లేదు. సన్నధాన్యం కూడా కేంద్రం రూపొందించినట్లు అటఖీ అంటే కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వాల్సిందేనని రూల్ పెట్టింది. క్వింటాల్ ధాన్యానికి అటఖీ కింద 67 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్ దొడ్డు వడ్లకు కుదురుతుంది కానీ.. సన్న వడ్లకు వర్కౌట్ కాదని మిల్లర్లు చేతులెత్తేస్తున్నారు. తెలంగాణ సర్కారు చెప్పినట్లు సన్న వడ్లు తీసుకుంటే.. క్వింటాల్‌కు 58 నుంచి 60 కేజీల బియ్యం మాత్రమే ఇస్తామంటున్నారు మిల్లర్లు.సీఎంఆర్ విషయంలో ప్రభుత్వం ససేమిరా అంటోంది. మిల్లర్లు మాత్రం సీఎంఆర్ ఇవ్వాలంటే క్వింటాల్‌కు 300 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైస్ మిల్లింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందని వాపోతున్నారు. ఈ విషయం కొలిక్కి రాక.. ధాన్యం కొనుగోళ్లు పరిస్థితి గందరగోళంగా మారింది. దీనంతటికి సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహానే కారణమనే చర్చ జరుగుతోంది. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రతీ ఏటా విడుదల చేసే విధివిధానాలను కూడా ఈసారి చాలా ఆలస్యంగా రిలీజ్ చేశారు.ప్రతీ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారంలోనే గైడ్‌లైన్స్ ప్రకటిస్తారు. కానీ ఈసారి అక్టోబర్ 28న విధివిధానాలను విడుదల చేశారు. దీనికి తోడు ఈసారి ప్రకటించిన కండీషన్స్‌తో మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పటి వరకు సన్న ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి కమిషనర్ విడుదల చేసిన కండీషన్సే ప్రధాన కారణమమనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం కూడా పూర్తిగా కమిషనర్ డీఎస్ చౌహాన్ మీదనే డిపెండ్ అవుతోందని..అందుకే గ్రౌండ్ రియాలిటీని అంచనా వేయలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది.ధాన్యం కొనుగోళ్ల విషయంలో పరిస్థితి చేయి దాటిపోతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కానీ ఇప్పటి వరకు మిల్లర్లు ప్రస్తావిస్తున్న సన్న ధాన్యం మిల్లింగ్ విషయంలో స్పష్టత రావడం లేదు. దాంతో కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం 40వేల టన్నులకు మించి ధాన్యం సేకరించలేదు. ప్రభుత్వం మాత్రం ఈసారి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తామని చెబుతోంది. పరిస్థితి ఇలానే ఉంటే.. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా సేకరించే పరిస్థితి ఉండదు. దీంతో ప్రభుత్వం చెప్పినట్లుగా రేషన్ కార్డుల మీద సన్న బియ్యం సప్లై కూడా కష్టమే అవుతుంది.

## కేటీఆర్ చుట్టూ బిగుసుకుంటున్న

# ఫార్ములా ఈ రేసు స్కాం

**హైదరాబాద్ :** ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో భారీ స్కామ్ జరిగిందని అనుమానిస్తున్న కేసులో ఏసీబీ దూకుడుగా దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కొరడా విసురుతోంది. రాష్ట్రంలో జరిగిన పలు స్కాములపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్ల అంశం, లిక్కర్ పాలసీ కేసు ఇలా పలు అంశాలపై గత ప్రభుత్వం అవినీతి ఆరోపణలు ఎదురుకుంటోంది. వీటిలో లిక్కర్ పాలసీ కేసులో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత కొన్ని నెలల పాటు జైలుకు సైతం వెళ్లి వచ్చారు. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో అవినీతి జరిగినట్టు ఆరోపణలు రావడంతో కేసీఆర్ ను విచారణకు ఆహ్వానించినప్పటికీ ఆయన వెళ్లలేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుగుతుండగా గత ప్రభుత్వంలో పనిచేసి ఆరోపణలు ఎదురుకున్న అధికారి విదేశాల్లో ఉన్నారు. ఫార్ములా ఈ-రేసింగ్‌కు సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు అక్రమంగా చెల్లించినట్లు గుర్తించారు. మున్సిపల్ శాఖ వద్ద రికార్డుల ఆధారంగా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు నోటీసులు ఇవ్వనున్నారు. ఫార్ములా ఈ-రేసింగ్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వంలోని పెద్దలకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ రేసు వ్యవహారం మొత్తం కేటీఆర్ కనుసన్నల్లో జరగడంతో ఆయనకే నోటీసులు ఇస్తారని అంటున్నారు. ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ రేస్‌లో రూ.55 కోట్లు ఎలాంటి అనుమతులు లేకుండా తరలించారు. ఐఏఎస్‌లు సహా అప్పటి బీఆర్ఎస్ సర్కారు పెద్దల ప్రమేయం ఉండడంతో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. నుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ప్రస్తుత ప్రభుత్వానికి లేఖ రాశారు. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏసీబీ వెంటనే విచారణ ప్రారంభించింది. కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. ఐఏఎస్‌లు మొదలు కీలక అధికారులు, నాటి ప్రజాప్రతినిధుల దాక వీరిలో ఉండే అవకాశం ఉంది. స్టేట్‌మెంట్ ఆధారంగా గత ప్రభుత్వంలోని కీలక నేతలకు నోటీసులు జారీ చేసి ప్రశ్నించే అవకాశం ఉంది. ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి అప్పటి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఆదేశిస్తేనే విదేశీ సంస్థలకు నిధులు విడుదల చేశామని ఇప్పటికే అధికారులు వెల్లడించారు. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారిగా పని చేసిన అర్వింద్ కుమార్ కేటీఆర్ నోటి మాట ద్వారా ఆదేశించడంతోనే నిధులు ఇచ్చామని అంటున్నారు. మున్సిపల్ శాఖ నుంచి నిధులు మాయమయ్యాయి. ఓ విదేశీ సంస్థకు వెళ్లాయి. ఆ విదేశీ సంస్థకు చెల్లించాల్సిన అవసరమే లేదు. చెల్లించేందుకు ఆర్థికశాఖ అనుమతి.. కేబినెట్ అనుమతి లేదు. పూర్తిగా ప్రజాధనం లెక్కల్లో లేకుండా పోయింది. ఇది పూర్తిగా నిధుల స్వాహా అనే అభిప్రాయం కల్పిస్తుంది. అందుకే ఏసీబీ కేసు నమోదు చేసింది. సీరియస్ నేరం కావడం పక్కాగా సాక్ష్యాలు ఉండటంతో విచారణకు పిలిచి అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

## యువత చెడు అలవాట్లకు

# దూరంగా ఉండాలి




**కమాన్ పూర్** యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం లోని కుక్కలాగూడూరు జడ్పీఎస్-ఎస్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్ మరియు ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సురేందర్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడలో అధికారుల పనితీరు

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా కోయ శ్రీహర్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుండి 24/7 విధులు నిర్వర్తిస్తూనే వున్నారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ, సమీక్షలు, సమావేశాలు, ఆకస్మిక తనిఖీలతో జిల్లాను జల్లెడ పడుతున్నారు. మండలం స్థాయి అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తూనే... విధుల్లో బాధ్యతలు లేని వారికి మెమోలు, సరెండర్లు, సస్పెండ్ లు చేస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ తన ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ఉన్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో మాత్రం వారి విధులు నిర్వహించడంలో చిత్తశుద్ధి కానరావడం లేదు కదా తోటి అధికారిని చూసి మారుదామనే ఆలోచన లేదు. సమయానికి జీతం డబ్బులు వస్తే సరిపోతుంది అనుకునే అధికారులు వున్నంతవరకు ఈ వ్యవస్థలో మార్పు రాదనే చెప్పాలేమో. ఈ నిర్లక్ష్యం ఖరీదు విద్యార్థుల ప్రాణం మీద కు వచ్చిన సంఘటన పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలం లోని కేజీబీవి హాస్టల్ లో జరిగింది. పర్యావరణ సంబంధిత సమస్యలా లేక ఆహరం కల్తీ తెలియని సందిగ్ధం. మొత్తానికి విద్యార్థులు కోలుకోవడం ఆనందమే అయినా జరిగిన పరిణామానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మళ్ళీ తల్లితండ్రులు పాఠశాలకు పంపాలంటే ఎన్నో భయాలు. హాస్టల్ పక్కనే ఉన్న డంపు యార్డు మూలంగా సమస్య వచ్చిందా మరే ఇతర కారణం ఏదైనా కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇక జిల్లా కేంద్రం మొదలు కొని మండలం, గ్రామ స్థాయి అధికారుల్లో విధుల నిర్వహణలో అశ్రద్ధ, బాధ్యత లేని తనం కనిపిస్తూనే ఉంటున్నాయి. వైద్య, విద్య, రెవెన్యూతోపాటు ప్రతి శాఖలో అవినీతి ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు సమయ పాలన లోపం. అధికారులు కార్యాలయాలకు ఎప్పుడు వస్తున్నారో... ఎప్పుడు వెళుతున్నారో తెలియని వైనం. అందులో పని చేసే అధికారికి క్రింద స్థాయి అధికారుల విషయమే పట్టింపు లేదు. తూతు మంత్రంగా డ్యూటీలు... మళ్ళీ బయట దందాలు... ఈ వ్యవహారం ముఖ్యంగా వైద్య, విద్యా శాఖలో ఎక్కువగా కనిపిస్తున్నది. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రి నడప రాదనే నిబంధనలను వారు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. బయట ప్రైవేట్ ఆసుపత్రి పెట్టి మరో డాక్టర్ తో మ్యానేజ్ చేస్తున్నారు. ఇక్కడి రోగులు అక్కడికి తరలించుకు పోవడంలో తెలివిని ఉపయోగిస్తూ తప్పించుకుంటున్నారు. ఇక విద్యా వ్యవస్థలో అధికారులు, ఉపాధ్యాయులు చాలా మంది రియల్, చైన్ మార్కెటింగ్ దందాలు విధుల సమయంలోనే చక్క బెడుతున్నారు. జిల్లాలోని పలు శాఖల్లో అధికారుల విదుల కోసం ప్రభుత్వం వారికి అద్దె ప్రతిపాదికన వాహనాలు కేటాయించారు. కానీ వారు వారి స్వంత వాహనాలు పెట్టుకోని దొంగ బిల్లు పెట్టి మోసాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కారు అసోసియేషన్ తరుపున ఓ జిల్లా అధికారిని సంప్రదిస్తే స్పందించక పోగా, వారిపై దురుసుగా మాట్లాడినట్లు సమాచారం. ఇంకా రెవెన్యూ, రవాణా శాఖ, సబ్ రిజిస్టర్, అబ్కారీ శాఖల్లో అయితే పట్ట పగ్గాల్లేని అవినీతి జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదేమో. కిరాణా షాపుల్లోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా, నిత్యం అటు గుండా వెల్లే అధికారులు చూసి చూడనట్లు ఉండే వైనం. రౌతు సక్రమంగా ఉన్నా, పని చేయని దొంగ గుర్రాలతో పని చేయించడం కష్టమేననే భావన పలువురిలో వ్యక్తమవుతున్నది. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి అధికారులు ఉంటే ఇక మండలం, గ్రామ స్థాయిల్లో చెప్పనలవి కానీ బాధలు. ఇటీవల మత్స్య శాఖలో కూడా చేప పిల్లల పంపిణీ వ్యవహారంలో పలు అవినీతి ఆరోపణలు బలంగా వినిపించాయి. నిజాయితీగా పని చేసే అధికారులు లేకుండా పోతున్నారనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కాగా ఇటీవల విధుల నిర్వహణలో అశ్రద్ధ చూపుతున్న పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక పోలీస్ శాఖలో అయితే ఆపరేషన్ గరుడ పేరుతో ఎన్ని విజయాలు సాధించారో వారికే తెలియాలి. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ఎక్కువ శాతం పోలీస్ వ్యవస్థ సీసీ కెమెరాల జపంతోనే కాలం గడిచి పోతున్నది. జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల మండల కేంద్రాలు పదుల సంఖ్యలో పోలీస్ ఠాణాలు ఉన్నా దొంగలను పట్టుకునే స్థాయిలో లేకపోవడం శోచనీయని పలువురు బహిరంగానే పేర్కొంటున్నారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో జిల్లా కేంద్రంలో పలు దొంగతనాలు జరిగినా వాటి చేదనలో ఇంకా మీనమెషాలే నడుస్తున్నాయి. సివిల్ కేసుల్లో ఉత్సాహం చూపే పోలీసులు, ప్రజా సమస్యల పరిష్కారంలో తేలిపోతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంత చెప్పినా తక్కువే అవుతున్నది.

### రాష్ట్ర మంత్రి కేంద్రంగా ఉన్న జిల్లాలో కూడా నిర్లక్ష్యమేనా ...

రాష్ట్ర మంత్రిగా దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కేంద్రంలోని మంథని నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అయినా అధికారులకు భయం, భక్తి లేకుండా పోతున్నది.

విధులు నిర్వహణలో అదే నిర్లక్ష్యం. సమయ పాలన లేదు. స్థానికంగాఉండరు. ఇలాంటి వారికి కొంతమంది

## దళిత ఎస్ఐ బలవణ్మరణానికి

# కారకులను శిక్షించాలి




పెద్దపల్లి ప్రతినిధి : కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో పని చేసిన దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు, జిలుక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనును పైఅధికారి కులం పేరుతో వేధించాడని ఆరోపించారు. అధికారి వేధింపులు పడలేక శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశానని ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం సదరు అధికారిని ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, మృతుడి భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పోరిక ఉదయ్ సింగ్, చక్రవర్తి, ఆరేపల్లి క్రాంతి కిరణ్, మొగిలి, ఎర్ర మోహన్ కృష్ణ, బాధిత కుటుంబ సభ్యురాలు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించి ప్రస్తుతం ఆసుపత్రుల్లో అవుతున్న బిల్లులకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని మరింత పెంచాలని కోరారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ .

ఈ సందర్భంగా నేడు తన క్యాంపు కార్యాలయంలో 67 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను తమ ఆదుకున్నామని తెలిపారు.

గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

# సీఎం చంద్రబాబుపై అనుచిత పోస్టులు

### - నిందితుడికి రిమాండ్

**గుంటూరు** సోషల్ మీడియాలో సిఎం చంద్ర బాబు ,ఉండి ఎమ్మెల్యే పై అనుచిత పోస్టుల పై పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసామని గుంటూరు వెస్ట్ డిఎస్పీ జయరాం ప్రసాద్ వెల్లడించారు. అనుచిత పోస్టుల పెట్టిన వెంకట్రామి రెడ్డి నీ అరెస్టు చేశాం . నిందితుడు పై గతంలో నాలుగు కేసులు ఉన్నాయి. నిందితుడు వైసిపి సోషల్ మీడియా విధులు నిర్వర్తిస్తున్నారు. నిందితుడు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారు. నిందితుడు కికోర్టు 14 రోజులు రిమాండ్ విధించిందని అన్నారు

## బ్యాట్మెంటన్ ఆకాడమీకి

# భూమి పూజ చేసిన పివి సింధు

**విశాఖపట్నం** విశాఖ ఆరిలోవలో ప్రభుత్వం కేటా యించిన భూమిలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి కుటుంబ సభ్యులతో కలిసి పీవీ సింధు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఏడాదిలోపు అకాడమీ నిర్మాణంచేస్తామని తెలిపారు. విశాఖలోని యువతకు బ్యాడ్మింటన్ నేర్చుకునే సామర్థ్యం ఎక్కువని చెప్పారు. అకాడమీకి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని, దీని ద్వారా ఎంతోమంది క్రీడాకారులు పథకాలు సాధించేలాగా చేస్తామనిపేర్కొన్నారు.

# ఆత్మహత్యాయత్నం చేసిన అఘోరి

**శ్రీకాళహస్తి** శ్రీ కాళహస్తి ఆలయం వద్ద లేడీ అఘోరికీ.. భద్రతా సిబ్బంది మధ్యన వివాదం జరిగింది. ప్రదాన శివాలయం లోకి వెళ్లాలని ఆలయం వద్దకు చేరుకున్న లేడీ అఘోరీకి ఒంటిపై బట్టలతో రావాలని భద్రతా సిబ్బందిఅడ్డుకున్నారు. కాసేపు తీవ్రంగా వాగ్వివాదం చేసిన అఘోరీ... కార్లో తెచ్చుకున్న పెట్రోల్ క్యాన్ ఓపెన్ చేసి ఆత్మహత్య యత్నం కి పాల్పడింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, స్థానికులు, లేడి కానిస్టేబుల్ లతోవంటిపై నీళ్లు పోసీ, దుస్తులు కట్టారు.

## పలు హోటళ్లలో తనిఖీలు..

# నోటీసుల జారీ

**హైదరాబాద్** గ్రేటర్ హైదరాబాద్ లోని హోటల్స్, రెస్టారెంట్స్ పై జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారుల నాన్ స్టాప్ దాడులు నిర్వహించారు. మూసాపేట్ కృతుంగ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేసారు. కిచెన్ లో ఎలుకలు, బొద్దింకలు ఉన్నట్లు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని నిర్ధారించారు. కుళ్లిన చికెన్ ను కృతుంగ హోటల్ నిర్వాహకులు. రోజుల తరబడి ఫ్రిజ్ లో నిల్వ ఉంచారు.ష మరోవైపు, ఓల్డ్ సిటీ సంతోష్ నగర్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర, ఉడిపి, సంతోష్ డాబా రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు జరిపారు. హోటల్స్ కిచెన్ లో బొద్దింకలు గుర్తించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేస్తున్నారు. ఫంగస్ వచ్చిన అల్లం ను స్టోర్ రూమ్ లో గుర్తించారు. ఆహార పదార్థాల్లో మోతాదుకు మించి ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నారు. కిచెన్ లో అపరిశుభ్రమైన వాతావరణం వుంది. దాంతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. ఆహార భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే క్రిమినల్ కేసులు పెడతామంటూ హెచ్చరించారు.



## చీర బిగువుగా కట్టుకోవడం వల్ల

# చర్మ క్యాన్సర్ ముప్పు

### - మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక



**న్యూఢిల్లీ** భారతీయ వస్త్రధారణలో చీరది ప్రత్యేక స్థానం. దేశంలో ఎక్కువ మంది మహిళలు చీరలే కట్టుకుంటారు. అయితే, చీర కట్టుకోవడాన్ని ఇష్టపడే మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక చేశారు. చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు ఉంటుందని తెలిపారు.మహారాష్ట్రలోని వార్ధలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ, బీహార్‌లోని మధుబని కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు ఇటీవల ఇద్దరు మహిళలు పార్శ్వంపై నొప్పితో వచ్చారు. వీరిని పరీక్షించిన వైద్యులు ఇద్దరికీ మార్జోలిన్ అల్సర్ అనే చర్మ క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించారు.వీరిద్దరూ రోజూ చీర కట్టుకుంటారని, చీర లోపల పెట్టికోట్‌ను నడుముకు బిగువుగా కట్టుకోవడం వల్లే చర్మ క్యాన్సర్ బారిన పడ్డారని వైద్యులు గుర్తించారు.

నడుముకు బిగువుగా చీర లేదా పెట్టికోట్ కట్టడం వల్ల తీవ్రమైన ఒత్తిడి కలిగి అల్సర్ ఏర్పడుతుందని, ఇది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. మహిళలు

# భారత్‌కు బాసటగా అగ్రరాజ్యం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ తన సమీప ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలపై విజయం సాధించారు. అధ్యక్షుడిగా విజయం సాధించిన నేపథ్యంలో త్వరలో ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచిన తర్వాత.. ప్రపంచం మొత్తం అతడి పరిపాలన ఎలా ఉండబోతుందో అంచనా వేస్తోంది. ఈ క్రమంలో భారత మీడియా కూడా ట్రంప్ పరిపాలించే విధానంపై విశ్లేషణ చేసింది. ముఖ్యంగా అమెరికా ? భారత సంబంధాలు ఎలా ఉంటాయోనని ఒక అంచనా వేసింది. ఎన్నికల ప్రచార సమయంలోనే " అమెరికాను సంబంధించిన ఫారిన్ అఫైర్స్ ను పునరుద్ధరిస్తాను" ట్రంప్ పదే పదే ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైన తర్వాత.. తమ దేశానికి సంబంధించిన ప్రయోజనాల విషయంలో ట్రంప్ విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా ఇరాన్ అణు ఒప్పందం, పారిస్ వాతావరణ ఒప్పందం అందులో ముఖ్యమైనవి. ఇక కీలకమైన అంతర్జాతీయ ఒప్పందాలను కూడా ట్రంప్ వివిధ దేశాలతో కుదుర్చుకున్నారు. కొన్ని దేశాలతో స్నేహపూర్వకంగా మెలిగారు. మరికొన్ని దేశాలతో యుద్ధ వాతావరణం కొనసాగించారు. అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఏ విధానాన్ని అయినా సరే ట్రంప్ తోసిపుచ్చారు. ఇప్పుడు మళ్లీ అమెరికాను అగ్ర పథం లో నిలబెడదామని ట్రంప్ ఎన్నికల సమయంలో పదేపదే ప్రస్తావించారు. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి అమెరికా అధ్యక్షుడైన తర్వాత.. భారతదేశంలో సహా ఇతర దేశాలతో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందాలపై ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దౌత్యం, వలసలు, వాణిజ్యం, సైనిక సహకారం వంటివి ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం.భారత్ అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఎన్నో సంవత్సరాల నుంచి సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల అమెరికా నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే ఉత్పత్తులపై అత్యధిక సుంకాలను విధిస్తున్నారని ట్రంప్ మండిపడ్డారు. తాము కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదే విధంగా పన్నులు వేస్తామని చెప్పారు. అయితే ఈ జాబితాలో భారత్ కు మినహాయింపు లభించే అవకాశం ఉండకపోవచ్చు.. భారత్ గొప్ప దేశమని, మిత్ర దేశమని, మోదీ తనకు మంచి మిత్రుడని, గొప్ప నాయకుడని ట్రంప్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో పన్నుల విషయాన్ని ప్రస్తావించారు. ఈ ప్రకారం చేసుకుంటే ట్రంప్ ఎలా వ్యవహరిస్తారు అనే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు.మన దేశం నుంచి అమెరికాకు ఉద్యోగాల నిమిత్తం అనేకమంది వెళ్తుంటారు. హెచ్ -1 బీ వీసాల మీదుగా వారు అమెరికాకు వెళ్తుంటారు. మన దేశానికి చెందిన ఐటీ కంపెనీలు ఇలా అమెరికాకు పంపిస్తుంటాయి. ఈ క్రమంలో ఈ విధానాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అమెరికా జీతాలతో సమానంగానే హెచ్ ? 1 బీ వీసా దారులకు ఇవ్వాలని ప్రతిపాదన వచ్చింది.అమెరికా భారత్ మధ్య సైనిక ఒప్పందాలు ఎప్పటినుంచో ఉన్నాయి. బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఏరోస్పేస్ కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇవే కాకుండా క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ ఒప్పందం కూడా రెండు దేశాల మధ్య జరిగింది. అమెరికా అధ్యక్షుడిగా ఎవరున్నప్పటికీ పసిఫిక్ ప్రాంతంలో చైనా ను నిలువరించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.

ఈ ప్రకారం చూసుకుంటే రెండు దేశాల మధ్య సైనిక సహకారం కొనసాగే అవకాశం కనిపిస్తోంది. రెండు దేశాల ఉమ్మడి లక్ష్యానికి క్వాడ్ కూటమి కూడా సహకరించే అవకాశం కనిపిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక సందర్భాల్లో తన వాణి వినిపించిన ట్రంప్.. పాకిస్తాన్ తో చేస్తున్న పోరాటంలో భారత్ కు సహకరించవచ్చని తెలుస్తోంది.

# డొనాల్డ్ ట్రంప్ జీతం ఎంతో తెలుసా, సౌకర్యాలు

## - నెలకు 3.3 కోట్ల రూపాయిల జీతం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆ ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయి.అమెరికా అధ్యక్షుడు వైట్ హౌస్ లో నివాసం ఉంటారు. అక్కడ 24/7 పాటు సెక్యూరిటీ ఉంటుంది. ఈగ కూడా వాలనివ్వకుండా సెక్యూరిటీ సిబ్బంది చూసుకుంటారు.. అమెరికా అధ్యక్షుడికి వార్షిక వేతనంగా నాలుగు లక్షల డాలర్ల వేతనం లభిస్తుంది. భారతీయ కరెన్సీ ప్రకారం చూసుకుంటే అది 3.3 కోట్ల వరకు ఉంటుంది. ఆ మొత్తాన్ని ఇవ్వాలని 2001లో అమెరికా కాంగ్రెస్ నిర్ణయించింది. అప్పటినుంచి అమెరికా అధ్యక్షుడి వేతన విషయంలో ఎటువంటి మార్పు లేదు. ఇక అమెరికా అధ్యక్షునిగా పనిచేసి.. రిటైర్ అయిన వారికి ప్రయోజనాల రూపంలో ప్రతి ఏడాది రెండు లక్షల డాలర్లు లభిస్తాయి. ఇతర అలవెన్స్ ల కింద లక్ష డాలర్లు అందుతాయి. వేతనం మాత్రమే కాకుండా అధికారిక ఖర్చులకోసం, వ్యక్తిగత ఖర్చులకోసం జీతంతో పాటు 50 వేల డాలర్లు లభిస్తాయి. అయితే ఇవి పన్ను రహితంగా ఉంటాయి. ప్రయాణ ఖర్చులకు 1,00,000 డాలర్లు లభిస్తాయి. అధ్యక్షుడు వినోదం కోసం 19 వేల డాలర్లు అందుతాయి. ఈ ప్రకారం చూసుకుంటే అధ్యక్షుడికి ప్రతి సంవత్సరం 5.69 లక్షల డాలర్లు లభిస్తాయి. కొత్త అధ్యక్షుడు వైట్ హౌస్ లో అడుగు పెట్టడానికి ముందు దానిని అందంగా అలంకరిస్తారు. దీనికోసం లక్ష డాలర్లు వెచ్చిస్తారుఇక అమెరికా అధ్యక్షుడు నివాసముండే వైట్ హౌస్ ను 1800 సంవత్సరంలో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవన సముదాయం 55 వేల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. ఇందులో 132 గదులు ఉన్నాయి. 35 బాత్ రూం లు ఉన్నాయి. ఇందులో టెన్నిస్ కోర్టు ప్రత్యేకంగా ఉంటుంది. జాగింగ్ ట్రాక్ అధునాతనంగా ఉంటుంది. మూవీ థియేటర్, ఈతకొలను వంటి సదుపాయాలు కూడా ఉంటాయి. అధ్యక్షుడి కోసం ఇక్కడ నిత్యం ఐదుగురు వంటవాళ్లు పనిచేస్తుంటారు. అధ్యక్షుడు కోరుకున్న విధంగా వంటలు వండి సర్వ్ చేస్తుంటారు.వైట్ హౌస్ మాత్రమే కాకుండా అమెరికా అధ్యక్షుడికి బ్లయిర్ హౌస్ అనే గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది వైట్ హౌస్ కంటే చాలా పెద్దది. 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఇందులో 119 గదులు ఉంటాయి. గెస్ట్ ల కోసం 20 పడక గదిలో ఉంటాయి. 35 స్నానాల గదులు ఉంటాయి. ఇందులో నాలుగు డైనింగ్ హాల్స్, జిమ్, సెలూన్ వంటివి కూడా ప్రత్యేకంగా ఉంటాయి.అమెరికా అధ్యక్షుడు కోసం క్యాంప్ డేవిడ్ పేరుతో హిల్ గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది మేరీ ల్యాండ్ రాష్ట్రంలో 128 ఎకరాలలో విస్తరించి ఉంది. హిల్ గెస్ట్ హౌస్ ను మొదట రుజ్ వెల్ట్ ఉపయోగించాడు. దీనిని ఎక్కువగా దౌత్యపరమైన విషయాలు చర్చించడానికి ఉపయోగిస్తారు.. అప్పట్లో ఈ కేంద్రం వేదికగానే ఈజిప్ట ? ఇజ్రాయిల్ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని క్యాంపు డేవిడ్ ఒప్పందం అని కూడా పిలుస్తారు.అమెరికా అధ్యక్షుడు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తారు. ఇందులో అనేక సౌకర్యాలు ఉంటాయి. ఈ విమానం గాలిలో ఉండగానే ఇంధనం నింపుకుంటుంది. ఇక మెరైన్ వన్ అనే హెలికాప్టర్ అమెరికా అధ్యక్షుడికి సేవలు అందిస్తుంది. ఇది గంటకు 241 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. బాంబు పేలుళ్లను కూడా ఇది తట్టుకుంటుంది. దీనికి మూడు ఇంజిన్లు ఉంటాయి. ఒక్కటి విఫలమైనా మిగతా రెండు ఇంజన్లతో ఆ హెలికాప్టర్ నడుస్తుంది. అయితే ఇలాంటి హెలికాప్టర్లు ఐదు ఉన్నాయి. శత్రువుల నుంచి అధ్యక్షుడిని కాపాడేందుకు ఇలా హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు.ఇక అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే కారు పేరు బీస్ట్. ఇది అద్భుతమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. అత్యంత భారీ భద్రత ప్రమాణాలతో దీనిని రూపొందించారు. అమెరికా అధ్యక్షుడు తను వెళ్లిన ప్రతి దేశానికీ.. ఈ కారు పరుగులు పెడుతుంటుంది. అమెరికా అధ్యక్షుడు మాత్రమే కాదు.. వారి కుటుంబ సభ్యులకు ఈ కారులో 24/7 అత్యంత రహస్య భద్రత ఉంటుంది.

## విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా

# కాంగ్రెస్ నిరసన

**విశాఖపట్నం** విద్యుత్ ఛార్జీల సర్దుబాటును వ్యతిరేకిస్తూ ఏపీ కాంగ్రెస్ కమిటీ ఏపీలో ఆందోళనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా విశాఖలో విద్యుత్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే కూటమి ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తుందని ఆరోపించారు.ఇప్పటికే కోట్లు భారం మోపడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మరో 11 వేల కోట్ల రూపాయలు పెంచడానికి సిద్ధం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా పోరాటం

**విశాఖపట్నం** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతామని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్,ఎంపి విజయసాయి రెడ్డి అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ గా పార్టీ అధి ష్టానం నియమించిన తర్వాత ఆయన విశాఖలో మాజీ మంత్రి , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నియోజకవర్గ సమన్వయకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణను చంద్రబాబు నాయుడు పూర్తిగా విస్మరించారన్నారు. లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని వేల కోట్లకు విక్రయించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంద న్నారు.అమరావతిని అభివృద్ధి చేయడం కోసం ఉత్తరాంధ్రకు చంద్రబాబు నాయుడు అన్యా యం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుం దని, భవిష్యత్తులో ఉత్తరాంధ్రలో నియోజకవర్గాల సంఖ్య 44 పెరుగుతాయన్నారు. మహిళా కోటాతో పాటు రిజర్వేషన్లు పలుచోట్ల మారతాయని వివరించారు.

# స్కూల్ ప్లే గ్రౌండ్‌ను కాపాడుకున్న లిటిల్ సోల్జర్స్

**హైదరాబాద్ :** గుడినే కాదూ.. గుడిలో లింగాన్ని మాయం చేస్తోన్న జమానా ఇది. ఇక బడి ఓ లెక్కా. అవును.. హైదరాబాద్ నాగోల్‌లోని ఓ స్కూల్ జాగాపై కన్నేసిన కబ్జాకోరు.. గజాల చొప్పున లెక్కగట్టి ఆక్రమణకు స్క్రీన్ ప్లే రచించాడు. అనుకున్నట్టే ప్రహారీ గోడను కూల్చేశాడు. అంతలోనే బడి పిల్లలంతా ఎదురు తిరిగారు. మా స్కూల్ మాగ్గావాలి అంటూ కదం తొక్కారు. నాగోల్ బండ్లగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 74ఏళ్ల చరిత్ర ఉంది. మరో ఏడాదైతే వజ్రోత్సవ సంబరాలు జరుపుకోవాల్సిన సమయం. కానీ ఏం లాభం? ఓ ప్రైవేట్ వ్యక్తి ఈ సర్కార్ స్కూల్‌పై కన్నేశాడు. దసరా సెలవుల్లో పోలీస్ ప్రొటెక్షన్‌తో వచ్చి కాంపౌండ్ వాల్‌ని కూల్చేశాడు. కూలిన గోడల్ని చూసి విద్యార్థులంతా భోరుమన్నారు. మా స్కూల్ మాక్కావాలంటూ రోడ్డెక్కారు. ప్లేట్లను చేతుల్లోకి తీసుకుని నినదించారు. కళ్లకు గంతలు కట్టుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు. ఏళ్ల తరబడి ఈ స్కూల్‌కి సొంత భవనం లేదు. ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా అందుకు తగ్గ వసతులు లేవు. రేకులతో కూడిన రెండు షెడ్లు.. ఓ వరండాలోనే క్లాస్‌లు జరుగుతున్నాయి. స్కూల్ దీనస్థితిని గమనించిన అధికారులు.. 1998లో బండ్లగూడ సర్వే నంబర్ 36/6లోని ప్రభుత్వ స్థలంలో 1.09 ఎకరాలను కేటాయించారు. తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల భవన నిర్మాణ పను?ల ప్రారంభించారు. గోడలు నిర్మిస్తుండగానే 2000లో కొందరు వ్యక్తులు అది తమ ఆస్తిగా పేర్కొంటూ కోర్టుకెళ్లారు2012లో అప్పటి తహశీల్దార్ సర్వే చేపట్టి.. ప్రభుత్వ భూమిగా నివేదిక సమర్పించడంతో కోర్టు ప్రభుత్వ భూమిగా తేల్చింది. ఆ తర్వాత సర్వశిక్ష అభయాన్ ఆధ్వర్యంలో స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. తరగతి గదుల నిర్మాణానికి పునాదుల దిమ్మెలు వేశారు. అంతలోనే మరోసారి ప్రైవేటు వ్యక్తులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. అప్పటినుంచి ఎన్నో ఇబ్బందుల మధ్య విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన 1.09ఎకరాల భూమి విలువ ప్రస్తుతం రూ.20కోట్ల వరకు ఉంటుంది. మూడు వైపుల ప్రభుత్వ స్థలం.. ఓ వైపు రోడ్డు ఉంటే అది ప్రైవేట్ వ్యక్తులది ఎలా అవుతుందని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇదే స్కూల్‌లో మేం చదువుకున్నాం.. మా పిల్లల్ని చదివిస్తున్నాం. అయినా కబ్జా పీడ మాత్రం వదలడం లేదంటున్నారు. స్కూల్‌కి సంబంధించిన హద్దులు, రికార్డులు పక్కాగా ఉన్నా.. అధికారుల నిర్లక్ష్యమే కబ్జాకోరులకి వరంగా మారుతుందనే ఆరోపణలు ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలంటున్నారు స్థానిక నేతలు. స్కూల్‌ని కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు లోకల్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. పక్కా రికార్డులు కోర్టులో సమర్పించి.. ప్రైవేట్ వ్యక్తుల ఆర్డర్ రద్దయ్యేలా చూస్తామన్నారు.ఉప్పల్, నాగోల్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మధ్య కాలంలో అనూహ్యంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఇదో శుభపరిణామం అనే చెప్పాలి. ఇలాంటి అవకాశాలను రెండు చేతులా ఒడిసిపట్టుకుని పిల్లలకు విద్యనందించాలి.

కానీ పాఠాలు చెప్పే పరిస్థితి లేకుండా చేస్తే ఎలా? కబ్జాకోరులు దర్జాగా బడి స్థలాన్ని మింగేస్తుంటే చూస్తూ ఉండిపోవాల్సిందేనా? ఈ మధ్య ఎంట్రీ ఇచ్చిన హైడ్రా.. స్కూల్ ఆక్రమణపై దృష్టి సారించాలంటున్నారు స్థానికులు. ఎక్కడెక్కడో నిర్మాణాలను కూల్చేస్తున్నారు. కానీ ఇక్కడి కబ్జారాయుళ్లపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా

# మంత్రుల మధ్య హెలికాప్టర్ ఫైట్

**హైదరాబాద్ :** ఉన్నది ఒక్కటే హెలికాప్టర్. సీఎం సహా 11మంది మంత్రులు ఏ లాంగ్ టూర్‌కు వెళ్ళినా ఆ హెలికాప్టర్‌ను వాడాలి. అయితే కొందరు మంత్రులకు హెలికాప్టర్ ఇచ్చి..మరి కొందరికి మాత్రం హెలికాప్టర్ ఇవ్వకపోవడంతో రచ్చ స్టార్ట్ అయిందట. ఇదేంటి మేము మంత్రులం కాదా..మాకు హెలికాప్టర్ వాడే అర్హత లేదా..నాకు హెలికాప్టర్ ఇవ్వొద్దని నీకు ఎవరు చెప్పారు అంటూ అధికారుల మీద గుస్సా అవుతున్నారట మంత్రులు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం ప్రభుత్వ హెలికాప్టర్‌ను యూజ్ చేస్తున్నారు. సీఎం పర్యటనలు లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉంటే మంత్రులు ఉపయోగించే వెసులుబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఒక మంత్రి కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు కలసి..హైదరాబాద్‌కు దూరంగా ఉన్న జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావాల్సి వచ్చినప్పుడు హెలికాప్టర్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందట. అందుకు ప్రత్యేకంగా నిబంధనలు ఏమీ లేవని అధికారులు చెబుతున్నారు.కొన్ని కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు తరచూ హెలికాప్టర్‌ను వాడుతున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లోనే వెళ్తున్నారు. నలుగురైదుగురు మంత్రులు మాత్రమే రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడుకోవడం, మిగతా మంత్రులకు ఆ అవకాశం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం అవుతోందట. వెసులుబాటును బట్టి అత్యవసరం అయితే తప్ప, లేకపోతే మంత్రుల బృందం వెళ్లే ప్రత్యేక సందర్భాల్లో సర్కార్ హెలికాప్టర్‌ను ఉపయోగిస్తుంటారని అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమంది మంత్రులు సాధారణ ప్రభుత్వ కార్యక్రమాలకు, హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారటమంత్రులు హెలికాప్టర్‌ను వాడుకునేందుకు ఎవరికి అభ్యంతరం లేదు. కానీ..కొందరికి మాత్రమే హెలికాప్టర్ ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయట. కొంతమంది మంత్రులు దూరంలో ఉన్న జిల్లాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా హెలికాప్టర్ ఇవ్వడం లేదని వాపోతున్నారట. దీంతో కొందరికి మాత్రమే హెలికాప్టర్‌లో వెళ్లే వెసులుబాటు కల్పించి, మిగతా వారి పట్ల వివక్ష చూపుతున్నారని ప్రోటోకాల్ అధికారులపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోం ది.అంతేకాకుండా మిగతా మంత్రులు తరచూ హెలికాప్టర్ వాడుకోవడం, హైదరాబాద్ దగ్గర ప్రాంతాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్లడంపై ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఇదే విషయాన్ని ఓ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. అప్పటి నుంచి రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడే మంత్రులు కూడా ఇప్పుడు రోడ్డు మార్గంలోనే వెళ్తున్నారని తెలుస్తోంది. ఈ మార్పునకు సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షనే కారణమా లేక ఇంకేదైనా రీజన్ ఉందా అన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. మొత్తానికి హెలికాప్టర్ విషయంలో మంత్రుల మధ్య వచ్చిన పొరపొచ్చాలకు పులిస్టాప్ పడినట్టేనని తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో ఠాగూర్ ట్రీట్మెంట్

**హైదరాబాద్ :** ఠాగూర్ సినిమాను ఎవరూ మరిచిపోరు. చనిపోయిన శవానికి ఎన్ని డబ్బులైనా ఇస్తాం బతికించుమంటే కార్పొరేట్ ఆస్పత్రి చేసిన నిర్వాకాన్ని మన చిరంజీవి కళ్లకు కట్టినట్టు చూపించాడు. ఇప్పుడే అదే సీన్ హైదరాబాద్ లో రిపీట్ అయ్యింది సినిమాను ఎవరూ మరిచిపోరు. చనిపోయిన శవానికి ఎన్ని డబ్బులైనా ఇస్తాం బతికించుమంటే కార్పొరేట్ ఆస్పత్రి చేసిన నిర్వాకాన్ని మన చిరంజీవి కళ్లకు కట్టినట్టు చూపించాడు. ఇప్పుడే అదే సీన్ హైదరాబాద్ లో రిపీట్ అయ్యింది. జూనియర్ వైద్యురాలి ప్రాణం తీసింది. ఆమె తరుపు వారు డబ్బులు కట్టకుంటే చికిత్స ఆపేసి అనంతరం చనిపోయినా కూడా బతికి ఉందని నాటకమాడి లక్షలు గుంజేసిన ఓ ఆస్పత్రి దారుణం వెలుగుచూసింది. పైసలు పీక్కుతునే ఈ కార్పొరేట్ ఆస్పత్రుల ఆగడాలు మరోసారి ఓ కుటుంబాన్ని చిదిమేశాయి.శవాలతోనూ పైసలు సంపాదించడం అంటే ఇదేనేమో. ఓ వైపు బిడ్డను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని చూసి జాలి చూపాల్సింది పోయి.. మిగిలిన డబ్బు కట్టి శవాన్ని తీసుకువెళ్లండని చెప్పడం ఆందోళనకు దారితీసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ పరిధిలో ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రి నిర్వాకంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కార్పొరేట్ ఆసుపత్రుల్లో పరిస్థితులను మరోసారి ఈ ఘటన చాటిచెప్పింది. అనారోగ్యానికి గురైన జూనియర్ డాక్టర్ నాగప్రియను ఆమె కుటుంబసభ్యులు హాస్పిటల్‌లో చేర్పించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. అప్పటికే ఆమెకు ట్రీట్మెంట్ కోసం ఫ్యామిలీ మెంబర్స్ రూ.3 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంకా రూ.4 లక్షలు బిల్లు పెండింగ్‌లో ఉందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. దీంతో ఆ డబ్బులు కట్టిన తరువాతనే డెడ్ బాడీ ఇస్తామని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. దీంతో బాధితులు ఎమ్మెల్యే గాంధీతో చెప్పించారు. అయినప్పటికీ ఆస్పత్రి యాజమాన్యం వినిపించుకోలేదు.అయితే.. ముందు రోజు అర్ధరాత్రి ఫోన్ చేసి రూ.మూడు లక్షలు కట్టాలని, లేదంటే ట్రీట్మెంట్ నిలిపివేస్తామంటూ ఆస్పత్రివర్గాలు నాగప్రియ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి తెలిపాయి. ఉదయాన్నే వారు అలా ఇలా సమకూర్చి మరో లక్ష పే చేశారు. కానీ.. ఆ తరువాత నాగప్రియ చనిపోయింది. మిగతా డబ్బు అంటూ ఆస్పత్రి వర్గాలు బెట్టు వీడలేదు. ఆ డబ్బులు చెల్లించాకనే శవాన్ని ఇస్తామని ఖరాఖండిగా చెప్పారు. అయితే.. తమ కూతురికి వైద్యం చేయడం ఆపేయడం వల్లనే చనిపోయిందని కుటుంబసభ్యులు,

# రేవంత్...అంతా తానై

**హైదరాబాద్ :** పదేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఈ క్రమంలో ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ ప్రతిదాంట్లోనూ కాంగ్రెస్‌కు అడ్డుపడుతూనే ఉంది. ఏ పథకం, ఏ అభివృద్ధి పని చేపట్టాలనుకుంటున్నా దానికి కాంగ్రెస్ వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. బీఆర్ఎస్ పార్టీ ఆ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెడుతోంది.పదేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఈ క్రమంలో ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ ప్రతిదాంట్లోనూ కాంగ్రెస్‌కు అడ్డుపడుతూనే ఉంది. ఏ పథకం, ఏ అభివృద్ధి పని చేపట్టాలనుకుంటున్నా దానికి కాంగ్రెస్ వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. బీఆర్ఎస్ పార్టీ ఆ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెడుతోంది. ఒకవిధంగా చెప్పాలంటే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిలా తయారైంది. అటు బీజేపీ కూడా ఏమాత్రం తగ్గకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై అటాక్ చేస్తూనే ఉంది. గ్రూప్ 1, మూసీ తదితర వివాదాలపై ఇరు పార్టీలు కూడా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఇలా ఎవరికి వారుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై అటాక్ చేస్తూనే ఉన్నాయి.అయితే.. రేవంత్‌కు ప్రతిపక్ష పార్టీల నుంచి ఈ విధమైన తలపోటు ఉంటే.. కొందరు సొంత పార్టీ నేతల వైఖరి కూడా ఇబ్బంది పెడుతోంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి వాళ్లు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆయన అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అయినప్పటికీ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.

దాంతో ఆయనను ఆదర్శంగా తీసుకొని చాలా మంది నేతలు తమ వాయిస్ వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై నిరసనగళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వ్యతిరేక వాయిస్‌లకు బ్రేక్ వేయాలని నిర్ణయించుకున్నారు. లేదంటే భవిష్యత్తులో పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందులు రావచ్చన్న ఉద్దేశంతో ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకోవడమే కాకుండా వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.ఇటీవల కులగణనపై గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలైన్ తప్పితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. పార్టీ మాట అంటే మాటేనని.. దానిని కాదని వేరే మాట్లాడితే పార్టీ ద్రోహులేనని అన్నట్లుగా చెప్పారు. తనకంటూ ప్రత్యేక ఎజెండా ఏమీ లేదని, పార్టీ ఎజెండానే తన ఎజెండా అని స్పష్టం చేశారు.ప్రాంతీయ పార్టీల్లో అధినేత తీసుకున్న నిర్ణయానికి పెద్దగా ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడరు. మాట్లాడలేరు కూడా. కానీ.. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించడంపై సీఎం ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వచ్చినట్లుగా వారు స్టేట్మెంట్లు ఇవ్వడం అలవాటు. అంతేకాకుండా గ్రూపుల కుమ్ములాటలూ సరేసరి. ముఖ్యంగా ఇప్పుడు కొత్త, పాత అన్న వివాదం నడుస్తూనే ఉంది. దీనికితోడు ఇటీవల రాష్ట్రంలో పలు కీలక ఘటనలూ జరిగాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అనుచరుడు జగిత్యాలలో మర్డర్ అయ్యాడు. దాంతో ఆయన కూడా ఫిరాయింపుదారులపై కీలక కామెంట్స్ చేశారు. ఇటు మరో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా మొదటి నుంచి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారన్నది స్పష్టం అవుతోంది.

# తెలంగాణలో మందుబాబులకు ఇబ్బందులు

**హైదరాబాద్ :** తెలంగాణలో మందుబాబులకు ఇబ్బందులు తలెత్తాయి. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మద్యం డెలివరీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారానే డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా, బిల్లింగ్ ప్రక్రియ జరుగుతోంది. కానీ సర్వర్లు మొరాయిస్తుండటంతో మద్యం సరఫరాకు నాడు బ్రేకులు పెడ్డాయి.

టెక్నికల్ ప్రాబ్లం వల్ల అటు డీలర్లు డిపోల నుంచి మద్యం తెచ్చుకోలేకపోతున్నారు. ఇటు మందుబాబులకు కొన్ని ప్రాంతాల్లో తమకు కావలసిన బ్రాండ్లు దొరకడం లేదు. కొన్ని బ్రాండ్ల మద్యం ఇదివరకే అయిపోనట్లు సమాచారం. కనీసం రాత్రిలోపు అయినా సర్వర్ల సమస్య పరిష్కారం అయితే తెలంగాణలో మద్యం సరఫరా మళ్లీ మొదలవుతుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మందు బాబులకు త్వరలోనే భారీ షాక్ తగలనుంది. ప్రభుత్వానికి అదనపు ఆదాయం కోసం ఎక్సైజ్ శాఖ త్వరలో మద్యం ధరలు పెంచడానికి ప్లాన్ సిద్ధం చేస్తోందని ప్రచారం కావడం తెలిసిందే. ఒక్కో బీరుపై దాదాపు రూ.20 వరకు ధర పెంచుతారని, అదే విధంగా లిక్కర్ బాటిల్స్ పై గరిష్టంగా 70 రూపాయల వరకు పెంచే అవకాశం కనిపిస్తోంది. కొత్తగా సవరించనున్న మద్యం ధరలతో తెలంగాణ ప్రభుత్వానికి అదనపు ఆదాయం నెలకు రూ.1000 కోట్ల వరకు సమకూరేలా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటుంది.ఇటీవల మద్యం విక్రయాలతో తెలంగాణ దేశంలో అగ్ర స్థానంలో నిలవడం తెలిసిందే. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ వెల్లడించిన సర్వే ప్రకారం.. గత ఏడాది తెలంగాణలో సగటున ఒక వ్యక్తి మద్యం కోసం రూ.1,623 ఖర్చు చేశారు. ఏపీలో సగటున రూ.1,306, పంజాబ్ లో రూ.1,245, ఛత్తీస్ గఢ్ లో రూ.1,227 ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

# కేటీఆర్ పాదయాత్రకు క్లియెరెన్స్ ..?

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేసేందుకు సిద్ధం అవుతున్నారని టాక్ నడుస్తుంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమవ్వడంతో పార్టీలో అన్ని తానై వ్యవహరిస్తున్న కేటీఆర్.. గ్రేటర్ హైదరాబాద్ కే పరిమితం అవుతున్నారన్న అభిప్రాయం ఉంది. కేటీఆర్ జిల్లా పర్యటనల పైన దృష్టి సారించడం లేదని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావు జిల్లాల పర్యటనలు , కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. రైతు నిరసనల పేరుతో హరీష్ రావు జిల్లా పర్యటనలకు శ్రీకారం చుట్టారు. హరీశ్ దూకుడుతో వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ వెనుక పడిపోతున్నారని చర్చ జరుగుతోంది.డ్యామేజ్‌ను కంట్రోల్ చేయడానికే కేటీఆర్ రైతు నిరసన రాగం ఎత్తుకుని చేవెళ్ళ నియోజకవర్గంలో దీక్ష చేపట్టారంటున్నారు. అయితే పార్టీలో నెంబరు టూ అనిపించుకోవడానికి కేటీఆర్ ప్రదర్శిస్తున్న దూకుడు తాజాగా అభాసుపాలైంది. పిలవని పేరంటానికి వెళ్లినట్లు హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్ల మహాధర్నాకు అటెండ్ అవ్వడానికి కేటీఆర్ రెడీ అవ్వడంపై ఏఐటీయూసీ నేతలు మండిపడుతున్నారు. కేటీఆర్‌ను రమ్మని తాము పిలువలేదన్నారు. రాజకీయ లబ్ధి పొందడానికే కేసీఆర్ వచ్చేందేకు ప్రయత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు బీఆర్ఎస్‌లో బావబామ్మరుదల మధ్యపోటీ మొదటి నుంచి కొనసాగుతుంది. కేసీఆర్ తరువాత ఎవరు కీలకం కానున్నారనే చర్చ పొలిటికల్ సర్కిల్లో జోరుగా సాగుతుంది. కేసీఅర్ తరువాత బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, హరీష్‌రావులే కీలకం. హరీశ్ రావుకు జిల్లాల్లో పట్టున్న నేతగా పేరుంటే , వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నటువంటి కేటీఆర్ గ్రేటర్ హైదరాబాద్‌కే పరిమితం అవుతున్నారన్న విమర్శలను మూటగట్టుకుంటున్నారు.ఇలాంటి తరుణంలో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర అంశాన్ని తెరపైకి తెచ్చారు కేటీఆర్. పాదయాత్రపై అధికారంగా ప్రకటన చేయనప్పటికీ.. ప్రజల్లో విస్తృతంగా చర్చ నడిలా సోషల్ మీడియాలో కేటీఆర్ వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. పాదయాత్రపై అధికార ప్రకటన చేయకుండా.. ప్రచారాన్ని మాత్రం స్టార్ట్ చేయడం వెనక ఉన్న వ్యూహం ఏంటనేది అంతుపట్టకుండా తయారైంది. గ్రేటర్ ప్రాంతానికే కేటీఆర్ పరిమితం అయ్యారనే టాక్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా తన ఇమేజ్‌ను పెంచుకునేందుకే పాదయాత్ర ప్లాన్ చేస్తున్నారనే టాక్ పార్టీ వర్గాల్లో ఉంది.అయితే కేటీఆర్ నిజంగా పాదయాత్రకు రెడీ అయితే? తమ నేత కూడా యాత్ర చేపడతారని హరీష్‌రావు వర్గీయులు సంకేతాలు ఇస్తున్నారు . కేటీఆర్ ఉత్తర తెలంగాణలో పాదయాత్ర మొదలు పెడితే దక్షిణ తెలంగాణ నుంచి హరీష్ రావు పాదయాత్ర స్టార్ట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా కేసీఆర్ ఏదో ఒక నిర్ణయం తీసుకునే దాక ఇద్దరు నేతల మధ్య పోటీ ఇలానే కొనసాగే అవకాశం ఉందంటున్నారు.రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీదే అధికారం .. మళ్ళీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ , హరీష్ రావు పదేపదే చెప్తున్నారు. అయితే కేసీఆర్ ఆరోగ్య రీత్యా ఆయన ఫాం హౌస్ కే పరిమితం అవుతున్నారని, ముమ్ముందు కూడా అదే పరిస్థితి ఉండవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. దాంతో రానున్న రోజుల్లో గులాబీబాస్ తన రాజకీయ వారసత్వాన్ని ఎవరికి కట్టబెడతారన్న చర్చ నడుస్తుది. ఒకవైపు మేనల్లుడు, మరోవైపు కొడుకు ఈ ఇద్దరు నేతల్లో ఎవరికో ఒకరికి పార్టీ పగ్గాలు ఇవ్వాలి కాబట్టి.. ఆయన కొడుకు వైపే మొగ్గ చూపే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ అదే జరిగితే హరీష్ రావు తీసుకునే నిర్ణయం పైన ఉత్కంఠ నెలకొంది . కేసీఆర్ మాటను తూచ తప్పకుండా పాటిస్తాను అని చెప్పే హరీష్ రావు ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటారా అనేది అనేది చర్చినీయాంశంగా మారిందిఇలాంటి పరిస్థితుల్లో అసలు కేటీఆర్ పాదయాత్రకు కేసీఆర్ క్లియరెన్స్ ఇస్తారా? ఇచ్చి లేనిపోని తలనొప్పి కొనితెచ్చుకుంటారా అన్నది తేలాల్సి ఉంది. తండ్రి అనుమతితో కేటీఆర్ పాదయాత్ర మొదలుపెడితే.. రాష్ట్రంలో రెండో మూల నుంచి హరీష్‌రావు పాదయాత్ర కూడా ప్రారంభం అవ్వడం ఖాయమన్న అభిప్రాయం ఉంది. అలా జరక్కుండా ఉండాలంటే కేటీఆర్ పాదయాత్రకు కేసీఆర్ రూట్ క్లియరెన్స్ ఇచ్చి.. హరీష్ రావుకి వ్యూహాత్మకంగా వేరే బాధ్యతలు కట్టబెట్టే అవకాశముందంటున్నారు. మరి చూడాలి బావబామ్మరుదుల ఆధిపత్య పోరు ఎటు నుంచి ఎటు దారితీస్తుందో.

# సోషల్ మీడియా ఓవర్ చేసే వారిని వెంటాడుతున్నారు

**గుంటూరు :** ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియాలో తిడితే ఇక కుదరదు. ఉపేక్షించరు కూడా. నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తారు కూడా. ఇప్పుడు ఏపీ పోలీసులు అదే చేస్తున్నారు. సోషల్ మీడియా యాక్టివిస్టుల మాటున వైసిపి అనుచరులు చేస్తున్న ఆగడాలపై ఫోకస్ పెట్టారు. సోషల్ మీడియాలో కొందరు రెచ్చిపోయారు. వైసిపి హయాంలో ఇటువంటి వారిని పెంచి పోషించడంతో ప్రత్యర్థులను వెంటాడారు.భావప్రకటన స్వేచ్ఛ పేరుతో రాజకీయ ప్రత్యర్థులను కించపరిచారు. కొంతమంది వైసీపీ యాక్టివిస్టుల చేసిన అతి అంతా కాదు. ఇప్పటికీ వారు అదే పంథాను అనుసరిస్తుండడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. సోషల్ మీడియా పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ విధానాలపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించింది.. ఒకే రోజు వందలాదిమందిపై కేసులు నమోదు చేసింది. కొందరిని అరెస్టు చేసింది కూడా. ఇటువంటి వారిలో పంచ్ ప్రభాకర్, ఇంటూరి కిరణ్, బుర్ర రవీంద్ర రెడ్డి లాంటి వాళ్లను కూడా అరెస్టు చేస్తున్నారు. సోషల్ మీడియా కీచకుల పని పడుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులను వెంటాడడం వీరి పని. ఇందుకు గాను రాజకీయ పార్టీలు భారీగా వీరికి ముట్ట చెబుతుంటాయి. గత వైసిపి పాలనలో ఇటువంటి వారికి చేతినిండా పుష్కలంగా పని ఉండేది. అధికార పార్టీ అండదండలతో వీరు రెచ్చిపోయేవారు. అయితే ఇప్పుడు వీరికి ఆదాయం తగ్గుముఖం పట్టింది. వైసిపి ఇప్పటికీ వీరిని పెంచి పోషిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. సీరియల్ కింద అరెస్టులు చేస్తుండడంతో.. వీరికి బెయిల్ రావడం కష్టమని భావిస్తున్నారు.వైసిపి హయాంలో న్యాయ వ్యవస్థ సైతం కామెంట్స్ చేసిన వారు ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా జడ్జిలను తిట్టిన వారు ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్నాళ్లు వారు మారుతారేమోనని చూశారు. కానీ దానిని మరింత అలుసుగా తీసుకున్నారు సోషల్ మీడియా కీచకులు. చివరికి హోం మంత్రి అనిత మీద కూడా మార్ఫింగులు చేస్తున్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో ఏ విధంగా వేధించారో చెప్పారు. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పోలీసుల దూకుడు చూస్తుంటే మరింతమంది అరెస్టులు కావడం ఖాయం అని తెలుస్తోంది.పంచ్ ప్రభాకర్ అనే వ్యక్తి సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అసభ్య పదజాలాలను వాడుతుంటారు. పంచ్ ప్రభాకర్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న ఇతను వైసీపీ సానుభూతిపరుడు. ఎన్నికల తరువాత కూడా రెచ్చిపోతుండడంతో ఈయనపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాయి జయంతి అనే ఎక్స్ ఎకౌంటు హోల్డర్ పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తానికైతే ఏపీ పోలీసులు సోషల్ మీడియా కీచకులకు పరుగులు పెట్టిస్తున్నారు.

# పిఠాపురంలో పవన్ ఇల్లు, ఆఫీసు పనులు ప్రారంభం

**కాకినాడ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో 12 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. ఈ భూమి రిజిస్ట్రేషన్ ను పవన్ తరఫున పౌరసరఫరాల కార్పొరేషన్ తోట సుధీర్ మంగళవారం పూర్తి చేశారు. ఈ స్థలంలో త్వరలోనే ఇల్లు, క్యాంపు కార్యాలయం నిర్మించనున్నట్లు జనసేన వర్గాలు తెలిపారు. ఎన్నికల సమయంలోనే..పిఠాపురంలో ఇల్లు కట్టుకుంటానని పవన్ అన్నారు. ఈ మాట మేరకు జులైలో పిఠాపురం నియోజకవర్గంలోని భోగాపురం, ఇల్లింద్రాడ రెవెన్యూ పరిధిలో గతంలో 1.44, 2.08 ఎకరాల స్థలం కొన్నారు. తాజాగా ఈ ప్రాంతంలోనే మరో 12 ఎకరాలు కొనుగోలు చేశారు.ఇల్లింద్రాడ రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్లు 13, 28, 29 పరిధిలో 12 ఎకరాలను పవన్ కల్యాణ్ కొనుగోలు చేశారు. ఇటీవల పిఠాపురంలో పర్యటించిన పవన్.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం పాడా (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ)ను ఏర్పాటు చేస్తామని పవన్ ప్రకటించారు. తాజాగా పిఠాపురంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం అభివృద్ధిపై దృష్టి పెట్టారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దివ్యాంగులకు ఉపకరణాలు, మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పిఠాపురం ప్రాంతం సమగ్రాభివృద్ధి కోసం 'పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా)' ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్థలంలో తన నివాస గృహంతో పాటు, పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవాలన్నది పవన్ ఆకాంక్షగా అభిమానులు చెబుతున్నారు. ఇప్పటికే మేము పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ క్యాప్షన్ క్రియేట్ చేసిన పిఠాపురం వాసులు, పవన్ తన మకాం అక్కడికే మారిస్తే, మా నియోజకవర్గానికి తిరుగు లేదు.. ఎదురులేదంటూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.ఇటీవల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గంలో పవన్ శంఖుస్థాపన చేశారు. అంతేకాదు ప్రతి పాఠశాల, వైద్యశాల ఒకటి కాదు రెండు కాదు ఏ సమస్య తన దృష్టికి వచ్చినా స్వంత నిధులను కూడా వెచ్చిస్తూనారు పవన్. అందుకేనేమో రావయ్యా.. రావయ్యా.. పవన్ అంటూ వారందరూ స్వాగతం పలుకుతున్నారు. వీరి కోరిక తీరే సమయం ఎప్పుడో మరోవైపు పంచగ వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల బాగోగులు, వారి జీవన స్థితిగతులు మెరుగుపరిచి పిఠాపురాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కొనుగోలు చేసిన ప్రాంతంలో ఎకరా భూమి ధర మార్కెట్ విలువ 16 లక్షల వరకు పలుకుతోంది. తాజాగా ఆయన మరో 12 ఎకరాలు కొనుగోలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ భూమి విలువ ఎకరా 20 లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అంటే ఈ 12 ఎకరాల ధర రెండు కోట్ల 40 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. అయితే పవన్ భూమి కొనుగోలు నేపథ్యంలో.. ఇతర జనసేన నేతలు సైతం అక్కడ భూములు పై పెట్టుబడి పెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. దీంతో పిఠాపురంలో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా సినీ ప్రముఖులు సైతం ఇక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

# అభయ యాప్‌పై అవగాహన



**ఏలూరు:** మహిళ పోలీసులు అభయ యాప్ పై ప్రజలకు విద్యార్థులకు స్థానిక ఆటో డ్రైవర్లకు విస్తృతమైన అవగాహన కల్పించారు. ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి ప్రియా తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఏలూరు జిల్లా ఎస్పీ మహిళల భద్రత కోసం అభయ యాప్ ను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ సెల్వి జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి లు సంయుక్తంగా ప్రారంభించారు ఈ యాప్ ప్రధాన లక్ష్యం మహిళల రక్షణ మా కర్తవ్యం నినాదంగా ఉంది. ఈ నేపథ్యంలో మొదటి రోజు బుధవారం సాయంత్రం నుండి రాత్రి వరకు మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి ప్రియతమ సిబ్బందితో విస్తృతంగా ఈ యాప్ గురించి నగరంలో అవగాహన కల్పించారు.

# హిందువులపై దాడులు ఎందుకు..

మొన్న బంగ్లాదేశ్? ఈరోజు కెనడా.. రేపు ఇంకెక్కడా..? ఎందుకు హిందువులపై దాడులు జరుగుతున్నాయి..? దౌత్యపరంగా భారత్ కెనడాల మధ్య కొనసాగుతున్న విభేదాల మధ్యలో తాజాగా హిందువులు టార్గెట్ అవ్వడం విస్మయానికి గురిచేసింది. కెనడాలో దివాలీ పూజల కోసం వెళుతున్న హిందువులపై కెనడాలోని ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులకు దిగారు. కెనడా పోలీసులు సైతం హిందువులపై దాడి చేశారు. ఈ దాడిని నిరసించే సమయంలోనూ కెనడా పోలీసులు రెచ్చిపోయారు. ఖలిస్తాన్ తీవ్రవాది నిజ్జర్ హత్యతో భారత్, కెనడా మధ్య దౌత్య వివాదాలు రాజుకున్నాయ్. అప్పటి నుండీ కెనడాలోని హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయి. వీటితో పాటు ఇరు దేశాల మధ్య దూరం కూడా పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, కెనడా ప్రధాని మాత్రం తమ దేశంలోని సిక్కు తీవ్రవాదాన్ని సమర్థిస్తూనే ఉన్నారు. ట్రూడో మెతక వైఖరి వల్ల కెనడాలో మూడవ అతిపెద్ద మతంగా ఉన్న హిందూ మత ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తోందని హిందూ వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్రిక్తతలు తగ్గెదెప్పుడా అని కెనడాలోని హిందువులు ఎదురుచూస్తున్నారు.ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో సలహాలు, సూచనలు ఇవ్వొచ్చే. అలాకాదని, కేవలం తన రాజకీయ లాభాల కోసం భారతదేశంపై బురద చల్లాలనుకుంటున్నారు కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో. భారత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించినప్పటి నుండీ తన మాటల్లో నిజముందని చెప్పడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు సరికదా.. ఇటీవల చేసిన కొత్త వాదనలో.. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా అధికారులు ఆరోపించారు. అక్టోబర్ 14 అర్థరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు.సిక్కు వేర్పాటువాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్ధాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు.ఇక, అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది. కెనడా ప్రధాని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి నిరసనగా, ఆరుగురు కెనడియన్ దౌత్యవేత్తలను బహిష్కరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, కెనడాలోని తమ హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు, మరికొందరు దౌత్యవేత్తలను కాల్ బ్యాక్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అయితే, భారత్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆరుగురు భారత దౌత్యవేత్తలను తామే బహిష్కరించామని ఆయన చెప్పారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వం సహకరించకపోవడమే ఇందుకు కారణమని ట్రూడో అన్నారు.కెనడాలో ఉన్న సిక్కు డయాస్పోరాలో ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతు ఉందనేది బహిరంగ రహస్యం. టెర్రర్ గ్రూపులకు మద్దతు ఇచ్చే కనీసం తొమ్మిది వేర్పాటువాద సంస్థలకు కెనడాలో స్థావరాలున్నట్లు సమాచారం ఉంది. వీటిపైన అనేకసార్లు బహిష్కరణ వేటుకూడా వేశారు. అయినప్పటికీ, కెనాడా దీనిపై చర్యలు తీసుకోలేదు. ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యతో సహా ఘోరమైన నేరాలకు పాల్పడిన ఖలిస్థాన్ తీవ్రవాదులపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని న్యూఢిల్లీలోని అధికారులు ఇటీవల వెల్లడించారు. వరల్డ్ సిక్ ఆర్గనైజేషన్-డబ్ల్యూఎస్ఓ, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్), సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె), బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ) వంటి ఖలిస్తాన్ అనుకూల సంస్థలు కెనడియన్ నేలపైన పాకిస్తాన్ ఆదేశానుసారం పని చేస్తున్నాయని భారత్ ఆరోపిస్తూనే ఉంది. అయినప్పటికీ, కెనడాలో యదేచ్చగా తీవ్రవాద కార్యకలాపాలు నడుస్తూనే ఉన్నాయ్.ఖలిస్థాన్ వాంటెడ్ టెర్రరిస్టులు, గ్యాంగ్‌స్టర్ల బహిష్కరణ అంశాన్ని, గతంలో కెనడా, భారత్‌ల మధ్య జరిగిన అనేక దౌత్య, భద్రతా చర్చల్లో భారత అధికారులు ప్రస్తావించారు. కానీ, కెనడా అధికారులు ఈ సమస్యను పట్టించుకోక పోగా? ఉగ్రవాద వ్యవహారల్లో మద్దతు ఇస్తూ వస్తున్నారు. దీనికి ఆధారాలు కూడా లేకపోలేదు. కెనడాలో ఖలిస్థాన్ ఉద్యమానికి సపోర్ట్‌గా అనేక పత్రాలు వ్యాప్తిలో ఉన్నాయి. ఖలిస్థాన్ మద్దతులో నడిచే ర్యాలీలు, సభలు యధేచ్ఛగా నడుస్తున్నాయి. కెనడాలోని హిందూ దేవాలయాలే లక్ష్యంగా హిందూ, భారత వ్యతిరేక పోస్టర్లు, గ్రాఫిటీ ప్రచారాలు తరుచుగా దర్శనిమిస్తాయి.ఆగస్ట్ 2024లో, ఖలిస్తాన్ అనుకూల బృందం భారత స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ కోసం ఏర్పాటు చేసిన ఒక వేదిక వద్దకు వచ్చి, "కెనడియన్ హిందువులు భారతదేశానికి తిరిగి వెళ్లండి" అని అరిచారు. ఈ సంఘటనకు ముందు, వేర్పాటువాద గ్రూపు అయిన సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ? ఖలిస్తానీ సిక్కులు-కెనడియన్ హిందువుల మధ్య "ముఖాముఖి" కోసం పిలుపునిస్తూ ఫ్లైయర్‌లను ప్రసారం చేసింది. వాటన్నింటినీ కెనడా ప్రభుత్వం ఎప్పుడూ నిరోధించడానికి ప్రయత్నించలేదు.

అలాగే, భారతీయ హిందువులపై జరిగి దాడులను కూడా ఆపలేదు.బంగ్లాదేశ్‌లో కూడా ఇటీవల హిందువులపై దాడులకు సంబంధించిన ఆందోళనలు పెరిగాయి. దీనిపై, అక్కడి తాత్కాలిక ప్రభుత్వ చీఫ్, నోబుల్ గ్రహీత మహ్మద్ యూనస్ స్పందిస్తూ? అలాంటి సంఘటనలు పెద్దగా జరగట్లేదన్నట్లే చెప్పారు. కెనడా ప్రధాని ట్రూడో మాదిరి యూనస్ కూడా బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పిస్తామంటూ హామిలిచ్చారు. ఇటు బంగ్లాదేశ్‌లో, అటు కెనడాలో హిందువులపై దాడులను చూస్తుంటే భవిష్యత్తు ఆందోళనకరంగా కనిపిస్తుంది. భారతదేశంపై ఉన్న ద్వేషాన్ని చూపించడానికి వాళ్ల దేశంలో పౌరులుగా ఉన్న హిందువులను హింసించడం అన్నది పౌర హక్కులకు భంగం కలిగించడం మాత్రమే కాదు, ఇది మానవ హక్కులను కూడా కాలరాయడమే అవుతుంది. అంతకుమించి, రాజకీయ లబ్ధి కోసం తమ దేశ గౌరవాన్ని తగలబెట్టి, చలికాచుకోవడమే అవుతుంది.

# ఏఐ హబ్‌గా అమరావతి

**విజయవాడ :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు సీఎం చంద్రబాబు. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే.. మరోవైపు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా కొన్ని కీలక రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చి.. అభివృద్ధి బాటలు వేయాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించారు.ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. వైవిధ్యంగా కూడా ఉంటాయి. ఏదైనా ముందుచూపుతో వ్యవహరిస్తారన్న మంచి పేరు ఆయనకు ఉంది. సైబరాబాద్ ఆలోచన ఆయనదే. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా.. ఈ విషయంలో మాత్రం మెజారిటీ ప్రజలు చంద్రబాబుకు జై కొడతారు. అయితే అనూహ్య పరిస్థితుల్లో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చింది. గత అనుభవాల దృష్ట్యా అభివృద్ధితోపాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు,రాష్ట్రానికి ఆదాయం సమకూర్చుకోవడం పై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ గా మార్చే ప్రణాళికలను రూపొందించారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,డ్రోన్ తయారీ,సెమీ కండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నది చంద్రబాబు లక్ష్యంగా తెలుస్తోంది. భవిష్యత్తులో అన్ని రకాల సేవలు, లావాదేవీలు డ్రోన్ టెక్నాలజీ ద్వారా జరగనున్నాయి. మొన్న విజయవాడ వరదల్లో సైతం డ్రోన్లతోనే బాధితులకు ఆహారం అందించారు. అదే డ్రోన్లతోనే సాగులో అనేక రకాలైన సేవలు చేపడుతున్నారు. దాదాపు అన్ని రంగాల్లో డ్రోన్ల ఎంట్రీ ఖాయంగా తెలుస్తోంది. అందుకే ఆ రంగంపై చంద్రబాబు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.మొన్న ఆ మధ్యన విజయవాడలో అంతర్జాతీయ డ్రోన్ల ప్రదర్శన నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రపంచ నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.సరికొత్త ఆవిష్కరణలు చేశారు. అయితే దీని వెనుక చంద్రబాబు ప్రత్యేక వ్యూహం ఉంది. అమరావతిని డ్రోన్ల హబ్ గా మార్చాలి అన్నది చంద్రబాబు ప్లాన్. దేశం యావత్తు అమరావతి వైపు చూసేలా.. భారీ డ్రోన్ల రూపకల్పనకు అమరావతిని చిరునామా చేయాలన్నది లక్ష్యం. అందుకే ఇక్కడ డ్రోన్ల ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచ నలుమూలల నుంచి ప్రతినిధులను ఆహ్వానించి.. అమరావతి చర్చకు వచ్చేలా చేశారు. మరోవైపు డ్రోన్ ఉత్పత్తి కంపెనీలకు అనంతపురంలో డెస్టినేషన్ గా మార్చాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇప్పటికే శ్రీ సిటీలో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యాయి. దానిని సెమీ కండక్టర్ హబ్ గా మార్చేందుకు చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సాగరనగరం విశాఖలో ఐటీ అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నారు చంద్రబాబు. ఇప్పటికే నారా లోకేష్ అమెరికా వెళ్లారు. దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.విశాఖలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల వసతులు ఉన్నాయి. అందుకు అక్కడ మరింత అభివృద్ధి చేసి.. ఐటీ రంగంలో విశాఖను దేశంలోనే అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు భావిస్తున్నారు. మొత్తానికి అయితే మంచి ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు బాబు. మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు జరిపారు. టెక్నాలజీ రంగంలో సంస్కరణలు తీసుకురానున్నట్లు తెలిపారు. అవి మంచి ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముందుకు సాగని రైతు కమిషన్

**హైదరాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. జీవో నెంబర్ 36తో దీన్ని ఏర్పాటు చేసి, కిసాన్ కాంగ్రెస్ నేత కోదండ రెడ్డిని చైర్మన్‌గా నియమించింది. భూ చట్టాల నిపుణుడు సునీల్‌తో సహా మరో ఆరుగురు సభ్యులుగా ఈ కమిషన్ ముందుకెళ్తోంది. మొదటి సమావేశం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో జరిగింది. అయితే, కమిషన్‌కు సంబంధించి అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. విద్యా కమిషన్‌కు వసతులు ఆగమేఘాలపై ఏర్పాటు కాగా, రైతు కమిషన్‌పై మాత్రం అశ్రద్ధ వహిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.బీఆర్‌కే భవన్‌లో కమిషన్ ఏర్పాటైంది కానీ, సరైన సౌకర్యాలు చేయలేదు సంబంధిత అధికారులు. కనీస వసతులు, కావాల్సిన సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్నారు సభ్యులు. చాంబర్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఉన్నతాధికారులు. ప్రస్తుతం చైర్మన్ కోదండ రెడ్డి కోసం ఒక చాంబర్ ఏర్పాటు చేయగా, అందులో వాష్ రూమ్‌కు డోర్ లేని పరిస్థితి. ఎవరైనా వాష్ రూమ్‌కు వెళ్లాలంటే మరొకరు దగ్గరలో నిలబడాల్సి వస్తోంది. వచ్చిన గెస్టులు దీన్ని చూసి షాక్ అవుతున్నారు. ఈ పరిస్థితి చూసి బాధ్యతలు తీసుకోడానికి సభ్యులు వెనుకాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోంది.బాధ్యతలు తీసుకున్న మెంబర్లు చాంబర్ల లేక చైర్మన్ రూమ్‌లోనే కూర్చుంటున్నారు. ఈ పరిస్థితి చూసి రాములు నాయక్ తనకు పదవి వద్దని అంటున్నట్టు సమాచారం. ఓవరాల్‌గా ఈ వ్యవహారం చూశాక, అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే, కిందిస్థాయిలో అధికారులు నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌కు కమిషన్ ఏర్పాటు ఇష్టం లేదనే టాక్ వినిపిస్తోంది. అందుకే, కమిషన్ ఏర్పాటుపై జీవో ఇవ్వడానికి ఈయన మొదట్లో ఆలస్యం చేశారని అనుకుంటున్నారు.రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటోంది ప్రజా ప్రభుత్వం. ఇప్పటికే రుణమాఫీ అందించి ఎన్నో కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. వారి అవసరాల కోసం ప్రభుత్వం రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తే, అధికారులు మాత్రం దీన్ని పెత్తనంగా భావిస్తున్నారు. అందుకే, పైసా కూడా వ్యవసాయ శాఖ నుండి విడుదల కావడం లేదట. దీంతో సొంత ఖర్చులతోనే టీ, స్నాక్స్ తెప్పించుకుంటున్నారు సభ్యులు. అంతేకాదు, సొంత మనుషులనే సిబ్బందిగా వాడుకుంటున్నారట. ఈ ఇష్యూని సీఎం దృష్టికి తీసుకెళ్లే పనిలో కమిషన్ చైర్మన్, సభ్యులు ఉన్నారురైతు కమిషన్‌పై సీఎం రేంత్ రెడ్డి ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారు. రైతుల పట్ల ఉన్న ప్రేమతో దీన్ని ఏర్పాటు చేశారు. కానీ, వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా వారిలో మార్పు రావాలి. నిజానిజాలు బయటకు తీసుకొస్తుంది. జాగ్రత్త ఆఫీసర్స్.

# మహారాష్ట్రలో రెబల్స్ గుబుల్స్

**ముంబై :** మహారాష్ట్రలో నామినేషన్ గడువు సోమవారంతో ముగియడంతో ఆయా పార్టీలు రెబల్స్ ను ఉపసంహరింపజేయడంలో కొంత వరకు సఫలీకృతులయ్యారు. కానీ అన్ని పార్టీల నుంచి కొన్ని చోట్ల రెబల్స్ ససేమిరా అనడంతో తలపట్టుకుంటున్నారు.. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తిరుగుబాటుదారులు (రెబెల్స్), ప్రత్యర్థులు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు దూరమయ్యారు. మొత్తం 3,203 మంది అభ్యర్థులు ఎన్నికల నుంచి వైదొలిగారు. మరాఠా కోటా ఉద్యమకారుడు మనోజ్ జరంగే-పాటిల్ అభ్యర్థులు, బీజేపీ మాజీ ఎంపీ గోపాల్ శెట్టి కూడా వైదొలిగారు. మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడనున్నాయి. గోపాల్ శెట్టి, స్వకృతి శర్మ, విశ్వజిత్ గైక్వాడ్, దాద్రావ్ కేచే, కరణ్ గైకర్, దిలీప్ కుమార్ భామ్రే వంటి పలువురు రెబల్స్ స్వతంత్ర నామినేషన్లను ఉపసంహరించుకునేలా బీజేపీ విజయవంతంగా ఒప్పించింది. దాని మిత్రపక్షం శివసేన తన తిరుగుబాటు ధన్‌రాజ్ మహాలేను డియోలాలీ నుంచి ఉపసంహరించుకునేలా చేసింది. ఇది ఎన్సీపీకి చెందిన నరహరి జిర్వాల్ అభ్యర్థిత్వానికి మద్దతిచ్చింది. మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) వైపు కాంగ్రెస్ రెబల్ ముక్తార్ షేక్, మధు చవాన్, ఆ పార్టీ అభ్యర్థి మధురిమా రాజే ఛత్రపతి వైదొలిగారు. పెన్, పన్వేల్, అలీబాగ్లలో మిత్రపక్షం పెసెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ (పీడబ్ల్యూపీ)కి మద్దతిస్తూ శివసేన (యూబీటీ) తన అభ్యర్థులను ఉపసంహరించుకుంది. కూటమి అధికారిక అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్స్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్, నానా పటిల్ గట్టిగా హెచ్చరించిన నేపథ్యంలో వీరు ఉప సంహకరించుకున్నారు.ఒక సామాజికవర్గం ఆధారంగా ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదని, స్వతంత్ర మరాఠా అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని జరంగే పాటిల్ విజ్ఞప్తి చేశారు. పార్వతి, దౌండ్ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు మద్దతిచ్చిన మరుసటి రోజే ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఫూలంబ్రి, కన్నడ, హింగోలి, పతారీ, హడ్‌గావ్ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. మరాఠా కమ్యూనిటీ బయటకు వెళ్లి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన ఆయన. దళితులు, ఇతర సంస్థలకు చెందిన అభ్యర్థుల జాబితాలో జాప్యం జరగడమే తాను ఎన్నికల పోటీ నుంచి వైదొలగడానికి కారణమని పేర్కొన్నారు. బీజేపీ మాజీ ఎంపీ గోపాల్ శెట్టి కూడా సీనియర్ నేత వినోద్ తవాడేను కలిసిన తర్వాత పార్టీ కంచుకోట బోరివాలి నుంచి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. సంజయ్ ఉపాధ్యాయ్ ను బీజేపీ బరిలోకి దింపడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన షెట్టి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ముంబై నార్త్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2 సార్లు ఎంపీగా ఎన్నికైన ఆయనకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ టికెట్ నిరాకరించడంతో ఆయన స్థానంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను బరిలోకి దింపింది. 2014-2024 మధ్య లోక్ సభలో బీజేపీ తరఫున ప్రాతినిధ్యం వహించిన షెట్టి 1992-2004 మధ్య బీఎంసీ కార్పొరేటర్ గా, 2004-2014 మధ్య బోరివాలి ఎమ్మెల్యేగా పనిచేశారు. రెబల్స్ ను ఎన్నికల పోటీ నుంచి తప్పుకునేలా ఒప్పిస్తామని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. ఆ తర్వాత మరో ఇద్దరు రెబల్ అభ్యర్థులు విశ్వజిత్ గైక్వాడ్, స్వకృతి శర్మ ఉద్గిర్, అంధేరీ ఈస్ట్ నుంచి వైదొలిగారు. ఎన్సీపీకి చెందిన సంజయ్ బన్సోడేకు మద్దతు తెలిపిన గైక్వాడ్ ఫడ్నవీస్ ఆదేశాలతో వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ ప్రదీప్ శర్మ సతీమణి శర్మ కూడా శివసేన అభ్యర్థి ముర్జీ పటేల్ కు మద్దతుగా స్వతంత్ర అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. నాసిక్ వెస్ట్ సీటు..మహేశ్ హిరే, కరణ్ గైకర్, దిలీప్ కుమార్ భామ్రే, శశికాంత్ జాదవ్ వంటి పలువురు బీజేపీ రెబల్స్ తమ స్వతంత్ర నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో నాసిక్ వెస్ట్ స్థానానికి పోటీ సన్నగిల్లింది. సీపీఐ(ఎం) అభ్యర్థి ఉదయ్ నర్కర్ కూడా తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో బీజేపీకి చెందిన సీమా మహేష్ హిరే, సుధాకర్ బద్గుజారుల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) పక్షాన కాంగ్రెస్ తిరుగుబాటు నేత ముక్తార్ షేక్ కస్బా పేట్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుని కూటమి అధికారిక అభ్యర్థి రవీంద్ర ధంగేకర్ కు మద్దతు పలికారు. కస్బా పేట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బీజేపీ అభ్యర్థి హేమంత్ నారాయణ్ రసానే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అభ్యర్థి గణేశ్ సోమనాథ్ భోక్రేతో తలపడనున్నారు. కొల్హాపూర్ నార్త్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మధురిమా రాజే ఛత్రపతి గడువు ముగిసిన కొన్ని నిమిషాల ముందు తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో ఎంవీఏకు అధికారిక అభ్యర్థి లేకుండా పోయారు. కొల్హాపూర్ రాజకుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మాలోజీ రాజే ఛత్రపతి సతీమణి మధురిమ రాజే ఛత్రపతిని రాజేష్ లట్కర్ కు బదులుగా కాంగ్రెస్ బరిలోకి దింపింది. లత్కర్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగి ఉప సంహకరణకు నిరాకరించడంతో, రాజకుటుంబం వారి బంధువులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. శివసేనకు చెందిన రాజేష్ క్షిర్సాగర్, లత్కర్, ఎంఎన్ఎస్ కు చెందిన అభిజిత్ దౌలత్ రౌత్ మధ్య ప్రత్యక్ష పోరు నెలకొంది. మాహిమ్ లో ముక్కోణపు సేన పోరు నుంచి వైదొలగడానికి శివసేనకు చెందిన మహిమ్ ఎమ్మెల్యే సదా సర్వాంకర్ నిరాకరించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఎంఎన్ఎస్ వారసుడు అమిత్ ఠాక్రే, శివసేన (యూబీటీ) అభ్యర్థి మహేశ్ సావంత్ తో తలపడుతున్నారు.

# వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

**విజయవాడ** వాలంటీర్ల వ్యవస్థపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్ సంఘాలతో ఆయన అమరావతిలో భేటీ అయ్యారు. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలన్న సర్పంచ్ల విజ్ఞప్తిపై పవన్ స్పందించారు. వాలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. కానీ గత ప్రభుత్వం వారిని మోసం చేసింది. వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చు. కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరు. ఇదో సాంకేతిక సమస్య అని ఆయన మాట్లాడారు.

# భారత్‌కు కలిసివచ్చినట్టేనా

**వాషింగ్టన్, న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. యావత్ ప్రపంచంపై ఆ దేశం ప్రభావం అలాంటిది. 90వ దశకం తర్వాత నుంచి ఆ దేశం భారతదేశంపై చూపే ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ట్రంప్ గతంలోనూ ఒక పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేయడం, కొన్ని అంశాలపై ఆయన నిక్కచ్చి వైఖరి గురించి భారతదేశానికి, అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు ఇప్పటికే తెలుసు కాబట్టి.. "ట్రంప్ గెలిస్తే భారతదేశానికి లాభం.. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు మాత్రం నష్టం" అన్న అభిప్రాయం చాలామందిలో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ విజయం భారత్‌కు వరమా లేక శాపమా అన్న విశ్లేషణ చాలా అవసరం. ముందుగా సానుకూలాంశాలను చర్చించుకుందాం.అమెరికా విదేశాంగ విధానంలో ట్రంప్ ఆసియా దేశాల్లో భారతదేశానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలకులు మాత్రం పాకిస్తాన్‌కు ఇతోధికంగా సహకరిస్తూ పరోక్షంగా భారతదేశానికి నష్టం కలిగిస్తూ వచ్చారు. కానీ ట్రంప్ హయాంలోనే భారత్-అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి. ఆయన హయాంలోనే అమెరికాతో భారత్ అతి పెద్ద రక్షణ ఒప్పందం చేసుకుంది. అంతేకాదు, మూలనపడ్డ క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్)ని పునరుద్ధరించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి సరిహద్దుల్లో సమస్యలు సృష్టించడంతో పాటు భారత మార్కెట్‌పై గుత్తాధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్న చైనా పట్ల ట్రంప్ అనుసరించే వైఖరి మన దేశానికి కలిసొచ్చే అంశం.భారతదేశానికి చిరకాల మిత్రదేశం రష్యా పట్ల ట్రంప్ వైఖరి డెమోక్రాట్ల మాదిరిగా లేదు. పైగా రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైన తర్వాత భారత్ ఏ పక్షానికి మద్దతు ఇవ్వకుండా తటస్థ వైఖరిని అవలంబిస్తూ రష్యాతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇది పశ్చిమ దేశాలకు నచ్చలేదు. ఇప్పుడు ట్రంప్ రాకతో ప్రపంచ పరిణామాల్లో చోటుచేసుకునే మార్పులు భారత్‌కు అనుకూలంగా మారతాయని ఆశించవచ్చు. ఎందుకంటే.. ట్రంప్ కూడా భారత్ మాదిరిగానే ఉక్రెయిన్ ? రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలతోనే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారు.భారత్‌లో ప్రజాస్వామ్యం, మత స్వేచ్ఛ గురించి అమెరికా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటుంది. కానీ ట్రంప్ హయాంలో అలాంటి జోక్యమేదీ కనిపించలేదు. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. పైగా మోదీ-ట్రంప్ మధ్య వ్యక్తిగత స్థాయిలో కూడా మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల్లో ట్రంప్ కోసం మోదీ అమెరికాలో పరోక్షంగా ప్రచారం కూడా చేశారు. అలాగే గుజరాత్ వచ్చినప్పుడు ట్రంప్ సైతం మోదీని కొనియాడి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కాబట్టి రానున్న నాలుగేళ్ల పాటు భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం, వ్యాఖ్యానాలు ఉండబోవని ఆశించవచ్చు.వాణిజ్యం విషయంలో భారత్ విధానాలను ట్రంప్ తప్పుబడుతూ వచ్చారు. భారత్ దిగుమతి చేసుకునే అమెరికా ఉత్పత్తులపై అధిక పన్నులు, సుంకాలు విధిస్తున్నామని, తద్వారా వారి వ్యాపారం సాగడం లేదన్నది ట్రంప్ మనోగతం. అదే సమయంలో భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న సేవలు, వస్తువులపై ఆ దేశం విధిస్తున్న పన్నులు, సుంకాలతో పోల్చితే.. భారత్ విధిస్తున్న పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇది వాణిజ్యంలో సమతుల్యత లేకుండా చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి 4 దశాబ్దాల క్రితం అమెరికా వాణిజ్యం ప్రపంచమంతా విస్తరించగా, నేడు అమెరికా మార్కెట్‌ను చైనా ఆక్రమించుకుంది. ఐటీ వంటి సేవా రంగాన్ని భారత్ ఆక్రమించుకుంది. దీంతో స్థానిక పరిశ్రమలకు వ్యాపారం లేకుండా పోయింది. స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందుకే భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 20% ఏకరూప సుంకం విధించాలని, చైనా నుంచి వచ్చే వస్తువులపై 60% సుంకం విధించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత జీడీపీ స్వల్పంగా దెబ్బతినే అవకాశం ఉంది. కొందరు ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం 2028 నాటికి భారత జీడీపీ 0.1% మేర కుదించుకుపోవచ్చు.ఇది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అంశం. అమెరికాలో లక్షల సంఖ్యలో భారతీయులు వర్క్ వీసాపై పనిచేస్తున్నారన్న విషయం అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా వారిలో దక్షిణాది రాష్ట్రాలవారు, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందినవారు అధిక సంఖ్యాకులు. భారత్ సహా ఆసియా దేశాల వచ్చేవారు అధిక జీతాలు పొందే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని, కింది స్థాయి ఉద్యోగాలను మెక్సికన్, లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ దేశాలవారు తన్నుకుపోతున్నారని అమెరికా సమాజం భావిస్తోంది. దీంతో స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దేశ జనాభాలో 60% వరకు ఉన్న స్థానిక అమెరికన్లలో ఈ అంశంపై నెలకొన్న అసహనమే ట్రంప్ విజయానికి కారణమైందని కూడా అర్థం చేసుకోవచ్చు. ట్రంప్ గతంలోనూ హెచ్ 1 బి వీసాల జారీ విషయంలో అనేక సరికొత్త ఆంక్షలు తీసుకొచ్చి కఠినతరం చేశారు. అమెరికా వికాసానికి హెచ్ 1 బి ఒక ముప్పుగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. అయితే గతంతో పోల్చితే భారతీయ వృత్తి నిపుణుల విషయంలో ఆయన కొంత సానుకూల వైఖరి కనబరుస్తున్నారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాసం కోసం ఇచ్చేవి) మంజూరు చేస్తారని ఆశిస్తున్నారు. ట్రంప్ నిలకడ లేని వ్యక్తిగా కూడా పేరొందారు. మిత్ర దేశాలైన జపాన్, సౌత్ కొరియాతోనూ పేచీకి దిగిన సందర్భాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ట్రంప్ తమ దేశ వలస చట్టాలు, విధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తారోనన్న ఆందోళన అక్కడున్న భారతీయులతో పాటు ఆ దేశానికి వెళ్లి స్థిరపడాలని కోరుకుంటున్న భారతీయుల్లో నెలకొంది.

# కేటీఆర్ ధీమా ఏంటీ



**హైదరాబాద్ :** కేటీఆర్ టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతుందని కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే పండుగకు ముందే దీపావళి బాంబులు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి కామెంట్స్ చేశారని అంటున్నారు. అయితే ఫార్ములా ఈ రేసు నిధుల రిలీజ్‌పై కేటీఆర్ స్పందించిన తీరు ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. బయట జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చేందుకే కేటీఆర్ మాట్లాడారా..లేక అలర్ట్ అయ్యారా అన్నదానిపై డిస్కషన్ జరుగుతోంది. అధికార పార్టీని డైలమాలో పడేసే వ్యూహంలో భాగంగానే ప్రెస్‌మీట్ పెట్టినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసలు విషయమేంటో చెప్పారా..లేక అరెస్ట్‌పై కంగారు పడి మీడియా ముందుకు వచ్చారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తప్పేం చేయలేదన్నట్లుగా చెప్తూనే..అరెస్ట్‌కు భయపడనంటూ కామెంట్స్ చేయడం మరింత చర్చనీయాంశం అవుతోంది. జైలుకు వెళ్లడానికి కూడా రెడీగా ఉన్నానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేటీఆర్ మాటల వెనక తప్పు చేయలేదనే ధీమా ఉందా లేక అరెస్ట్‌కు మానసికంగా సిద్ధమయ్యారా అన్నది ఆసక్తికరంగా మారింది.ఫార్ములా ఈ రేస్ నిధుల విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఇప్పుడు కేటీఆర్ డైరెక్టుగా ప్రెస్‌మీట్ పెట్టడంతో అసలు విషయమేంటన్న దానిపై చర్చ మొదలైంది. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫార్ములా-ఈ కార్ రేసు నిర్వహించారు. ఆశించిన ఆదాయం రాకపోవడంతో ప్రమోటర్ తప్పుకున్నారు.దీంతో అప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ రిక్వెస్ట్ చేయడంతో 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన 2వ దఫా రేస్ నిర్వహణకు హెచ్‌ఎండియే రూ.55 కోట్లు ఈఖాకు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. అయితే ఆర్థికశాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా ఇస్తారంటూ అధికార కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇదే విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కేటీఆరే మీడియా ముందుకు వచ్చి అసలు విషయం ఏంటో చెప్పే ప్రయత్నం చేశారు.ఫార్ములా ఈ రేస్ కోసం స్పాన్సర్లు దొరకలేదంటే..ప్రమోటర్లు దొరికే వరకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున పెట్టుబడి పెట్టామంటున్నారు కేటీఆర్. హైదరాబాద్ బ్రాండ్ వాల్యూ పెంచడానికి ఫార్ములా ఈ రేసు కోసం అర్జెంట్‌గా రూ.55 కోట్లు కట్టాలంటే కట్టామని చెప్పుకొచ్చారు. ఇదంతా హెచ్‌ఎండియేకు తెలియకుండా జరిగిందనడం సరికాదంటున్న కేటీఆర్..నవంబర్ 14న హెచ్‌ఎండియే జీవో కూడా ఇచ్చినట్లు తెలిపారు.హెచ్‌ఎండియే ఇండిపెండెంట్ బోర్డు అని..హెచ్‌ఎండియే నిర్ణయాలు తీసుకోవాలంటే క్యాబినెట్ ఆమోదం అవసరం లేదంటున్నారు కేటీఆర్. హెచ్‌ఎండియేకు ఛైర్మన్‌గా సీఎం, వైస్ ఛైర్మన్‌గా మున్సిపల్ మినిస్టర్, ఎండీగా మెట్రోపాలిటన్ కమిషనర్ ఉంటారని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎన్నికల ముందు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్ కావొద్దని ఫార్ములా ఈ రేస్‌కు ఫండ్స్ రిలీజ్ చేయిమని తానే చెప్పానని క్లారిటీ ఇచ్చేలా మాట్లాడారు కేటీఆర్.

**యోగా చేసుకుంటా అంటూ కామెంట్** తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై రేవంత్‌రెడ్డి సర్కార్ విచారణ జరిపిస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల కేసుల విచారణ తుది దశకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ విచారణ జరుగుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా రేసు విషయంలో ఓ విదేశీ సంస్థకు రూ.55 కోట్లు కేటాయించినట్లు ధ్రువీకరించారు. ఇందుకు మాజీ ఆర్థిక కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను విచారణ చేశారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీంతో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ విషయంలో ఈడీ కూడా రంగంలోకి దిగింది. అక్రమంగా నిధుల కేటాయింపుపై ఎఫ్ఐఆర్ నమోదుకు గవర్నర్‌కు లేఖ కూడా రాసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ అరెస్టు తప్పదన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో కేటీఆర్ తొలిసారి స్పందించారు. బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో మాటా?లారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఫార్ములా ఈరేస్ తెచ్చి ఘనంగా నిర్వహించామన్నారు. కానీ, రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి షేమ్ తెచ్చాడని సెటైర్లు వేశారు. ఇలాంటి సీఎం ఒలింపిక్స్ నిర్వహించడం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఒలింపిక్స్‌కు ఎంత ఖర?చవుతుందో తెలుసా అని ఎద్దేవా చేశారు.హైదరాబాద్‌లో ఫార్ములా రేస్ నిర్వహించాలన్నది రెండు దశాబ్దాల కల అని తెలిపారు. 2003లో సీఎం రేవంత్‌రెడ్డి గురువు, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఎఫ్1 రేసు నిర్వహించాలని ప్రయత్నించారని గుర్తు చేశారు. గురువు కలను విష్యుడు నెరవేర్చలేదు కానీ, తాము నెరవేర్చామని తెలిపారు. ఇక దేశంలో యూపీఏ ప్రభుత్వం కామన్‌వెల్త్ గేమ్స్ కోసం రూ.70,600 కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. ఇందులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. తమిళనాడులో క ఊడా జరిగిన ఫార్ములా 4 అనే రేసు కోసం రూ.42 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఫార్ములా 1 ఈ రేసును రేసుగా మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ కార్లను ప్రమోట్ చేయాలనుకున్నామని తెలిపారు. ఇక ఈ రేసు కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.40 కోట్లు మాత్రమే అన్నారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ700 కోట్లు అని చెపాపరు. ఫార్ములా ఈ రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా రూ.2,500 కోట?ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు.ఇక ఈ రేస్ పోటీలకు స్పాన్సర్లు దొరకకపోవడంతో ప్రమోటర్ దొరికే వరకు తానే భరోసాగా ఉంటనని చెప్పానన్నారు. ఇందుకు ప్రభుత్వ తరఫున డబ్బు ఇద్దామని చెప్పినట్లు అంగీకరించారు. హెచ్‌ఎండీఏకు తెలియకుండా డబ్బులు ఇచ్చామని చేస్తున్నా ఆరోపణలను ఖండిచారు. డబ్బుల కేటాయింపు హెచ్‌ఎండీఏకు తెలుసన్నారు. ఈ రేస్‌ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు రూ.55 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో అరవింద్‌కుమార్ తప్పు లేదనితెలిపారు. తానే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. పురపాలక శాఖలో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జెస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారు. హెచ్‌ఎండీఏ స్వతంత్ర బోర్డు అని తెలిపారు.ఈ కేసులో తనను జైలుకు పంపితే యోగా చేసుకుంటానని తెలిపారు.ం

కేసు పెడితే పెట్టండి.. అరెస్టు చేస్తే చేసుకోండి నాకేం ఫికర్ పడదు. ఓరెండు, మూడునెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతానంటే నాకేం అభ్యంతరం లేదు. జైల్లో యోగా చేసుకుంటా.. బయటకు వచ్చాక పాదయాత్ర చేస్తా అని కేటీఆర్ తెలిపారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదని తెలిపారు. ముఖ్యమైన మంత్రిగా అన్నీ తానై వ్యవహరించిన కేటీఆర్‌కు ఇప్పుడు అరెస్టు భయం పటుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రూ.55 కోట్లు ఎవరికి

# బీరులో బెకబెకలు...

**నిజామాబాద్ :** బీర్లలో జంతువుల అవశేషాలు కనిపించడం సర్వసాధారణంగా మారింది. గతంలో కరీంనగర్ జిల్లాలో బీర్ సీసాలో బల్లి కనిపించింది. దానిపై మందుబాబులు తాము బీర్ కొనుగోలు చేసిన వైన్ షాప్ నిర్వాహకుడిని నిలదీశారు. అయితే అది తన తప్పు కాదని.. డిస్టిల్లరి నుంచి వచ్చిన బీర్లను మాత్రమే తమ విక్రయిస్తున్నామని.. మీకు ఏదైనా ఇబ్బంది అనిపిస్తే ఆ బీరు సీసా మీద ఉన్న కస్టమర్ కేర్ నెంబర్ కి ఫోన్ చేసి అడగవచ్చని సూచించారు. ఆ సమాధానంతో సంతృప్తి చెందని మందుబాబులు ఆ వైన్ షాప్ ఎదుట గొడవకి దిగారు. దీంతో ఎక్సైజ్ అధికారులు కల్పించుకొని గొడవను సద్దుమణిగించారు. చివరికి ఆ వైన్ షాప్ నిర్వాహకుడుతో ఆ మందు బాబులకు కొన్ని బీర్లు ఇప్పించారు. ఆ సంఘటన మర్చిపోకముందే నిజామాబాద్ జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. ఓ మందు బాబు కొనుగోలు చేసిన బీర్లు చనిపోయిన కప్ప ప్రత్యక్షమైంది. దీంతో అతడు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వైన్ షాప్ నిర్వాహకులను నిలదీశాడు. అయితే వారి దగ్గర నుంచి సంతృప్తికరమైన సమాధానం లభించకపోవడంతో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది.బీర్ లలో చనిపోయిన జంతువుల అవశేషాలు కనిపించడం ఇటీవల పెరిగిపోయింది.. బీర్లలో బొద్దింకలు, బల్లులు, కప్పలు కనిపించడం సర్వసాధారణంగా మారిపోయింది.. ఎంతో ఉత్సాహంతో బీర్లు కొనుగోలు చేసి.. తాగుదామని భావించిన మందు బాబులకు.. ఆ జంతువుల అవశేషాలు కనిపించడం మింగుడు పడటం లేదు." ఎప్పటినుంచో మద్యం తాగి అలవాటు ఉంది. దానిని ఇప్పుడు మానుకోలేకపోతున్నాం. పొద్దంతా కాయాకష్టం చేసి.. ఆ నొప్పులను మర్చిపోవడానికి మద్యం తాగుతున్నాం.

మా సంపాదన మొత్తంలో సింహభాగం తాగుడికే ఖర్చు చేస్తున్నాం. మా ఇంటిని గుల్ల చేసుకుంటున్నాం. ఒంటికి నష్టం చేకూర్చుకుంటున్నాం. ప్రభుత్వానికి దండిగా ఆదాయం ఇస్తున్నాం. అయినప్పటికీ మా మీద కనికరం లేదు. పైగా మాపై ఈ సమాజం తాగుబోతులు అని ముద్ర వేసింది. చివరికి మా రక్త మాంసాల మీద వ్యాపారం చేసే మద్యం కంపెనీలు కూడా మమ్మల్ని చులకనగా చూస్తున్నాయి. మాకు అందించే మద్యాన్ని కూడా ఇలా తయారు చేస్తున్నాయని" మందుబాబులు వాపోతున్నారు.. అయితే దీనిపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు చెప్పడంతో..ఆ బీర్ కొనుగోలు చేసిన వ్యక్తి శాంతించాడు.

మొత్తానికైతే ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. కాగా, ఈ విషయంపై మందుబాబులు సామాజిక మాధ్యమాలలో స్పందిస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.

ఆ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.**బీరు సీసాలో కప్ప..!** నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలో ఓ వ్యక్తి బీరు కొనుగోలు చేయగా అందులో కప్ప ప్రత్యక్ష్యమైంది. దీంతో ఆ మందుబాబు ఖంగుతిన్నాడు. అనంతరం అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

# కమలాపురంలో ఏం జరుగుతోంది...

**ఖమ్మం :** నే శివయ్యను.. నా మాట వినండి.. లేకుంటే అంతా నష్టమే జరుగుతుందంటూ.. కమలాపురంలో బాలుడు పూనకంతో చెప్పిన మాటలు వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియగా, వారందరూ కమలాపురంకు చేరుకుంటున్నారు. అలాగే ఓ వైపు బాలుడు చెప్పినట్లుగా గ్రామస్తులు 6 అడుగుల గుంతను తీసే పనిలో నిమగ్నమయ్యారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, కమలాపురం గ్రామంలో అశోక్ అనే బాలుడు ఉన్నట్లుండి ఒక్కసారిగా పూనకంతో ఊగిపోయాడు. ఎప్పుడూ లేనివిధంగా అశోక్ పూనకంతో ఊగుతుండగా, కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు అసలు విషయం చెప్పేశారు. ఇంతకు అసలు ఆ బాలుడు ఏమి చెబుతాడోనంటూ అందరూ గుమికూడారు.అశోక్ తన వాక్కు చెప్పడం ప్రారంభించాడు. ఆ వాక్కులో తాను పరమ శివుడినని, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి తవ్వితే నందీశ్వరుడు, శివుడి విగ్రహాలు బయటపడతాయని చెప్పారు. అసలే కార్తీక మాసం.. పరమ శివయ్యకు ప్రీతికరమైన మాసమిది. అటువంటి మాసంలో బాలుడు పూనకంతో ఊగిపోతూ.. ఆరడుగుల గొయ్యి తవ్వాలని కోరడంతో గ్రామస్తులు చర్చలు సాగిస్తున్నారు. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియడంతో, భారీగా బాలుడి వాక్కు వినేందుకు కమలాపురం చేరుకుంటున్నారు.కమలాపురం గ్రామం సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ ఉంది. అక్కడ గత మూడేళ్లుగా స్థానికులు నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. దీనితో అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగి, ఇది అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని, ఖాళీ చేయాలని గ్రామస్థులను కోరుతున్నారు. ఇలాంటి సమయంలోనే గత 5 నెలలుగా అదే గ్రామానికి చెందిన బాలుడు అశోక్ పూనకంతో ఊగుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. రోజూ ఏదో వాక్కు చెబుతుండగా, గ్రామస్తులు భయపడి చివరకు ఓ పూజారిని సంప్రదించారట.అటువంటి సంధర్భంలోనే బాలుడు అశోక్ మంగళవారం పూనకంతో ఊగుతూ, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి త్రవ్వాలని, అక్కడ నందీశ్వరుడు, పరమశివయ్య విగ్రహాలు బయల్పడతాయని వాక్కు చెప్పాడు. ఇక అంతే గ్రామస్తులు రంగంలోకి దిగి నిన్న కొంత త్రవ్వకం సాగించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఆ ప్రదేశానికి చేరుకొని, ఆ ప్రదేశంలో శివలింగం బయటపడితే గుడి కట్టుకోవచ్చని, రిజర్వ్ ఫారెస్ట్ లో నివాసాలను మాత్రం తొలగించాలని కోరుతున్నారు. ఇది నిన్నటి మాట కాగా, నేడు అధికారుల మాట మారిందని గ్రామస్థులు తెలుపుతున్నారు.స్థానికులు మాత్రం ఇక్కడ ఉపవాసాలు ఉంటూ త్రవ్వకాలు కొనసాగిస్తున్నామని, తాము ఉండే పరిసరాల్లో దేవుడు బయటపడడం తమకు దక్కిన భాగ్యం అంటున్నారు గ్రామస్తులు. కానీ అశోక్ అనే బాలుడు మాత్రం, ఇప్పటికీ పూనకంతో ఊగుతూ అదే ప్రదేశంలో ఉండడం విశేషం. ఓ వైపు ఫారెస్ట్ అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ద్వారా అనుమతి తెచ్చుకొని, త్రవ్వకాలు సాగించాలని మరో వైపు కోరుతున్నారు. మరోవైపు గ్రామస్తులు గుంటను త్రవ్వలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అక్కడ ఉంది. గ్రామస్తులు మాత్రం ప్రొక్లెయిన్ ద్వారా బాలుడు చెప్పిన ప్రదేశంలో త్రవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. మరి చూడాలి అసలు బాలుడి వాక్కు వాస్తవం అవుతుందా.. అలాగే అధికారులు అనుమతులు ఇచ్చి త్రవ్విస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీపై డైలమా

**కరీంనగర్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఉద్యమ సమయంలో స్వామిగౌడ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీ అధికారికంగా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన ఎన్నికల్లో కూడా పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ ఎన్నికలకు పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఇంకా ఎటూ తేలడం లేదు. మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీష్ రావు, పార్టీ కీలక నేతలు మాజీ ఎంపీలు కల్వకుంట్ల కవిత, జోగినపల్లి సంతోశ్‌లు ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోకే వస్తారు.గులాబీ పార్టీలో కీలక నేతలంతా ఈ ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధి నుంచే ప్రాతినిధ్యం వహిస్తూ..ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఎలా అని గులాబీ నేతల్లో చర్చ జరుగుతుందంట. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతతో పట్టభద్రుల మద్దతు ఉండదని పోటీ చేయలేదు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వ పనితీరుపై ఉద్యోగులు, పట్టభద్రులు అసంతృప్తితో ఉన్నారని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే పోటీ చేస్తే కలసి వస్తుందని భావిస్తున్నారు.ఎన్నికలు జరిగే నాటికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది గడిచిపోతుందని.. అప్పుడు పరిస్థితులు మరింత అనుకూలంగా ఉంటాయని అంచనా వేసుకుంటున్నారు బీఆర్ఎస్ నేతలు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉండి ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదనే అభిప్రాయాన్ని పలువురు గులాబీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ఓటములు ఎలా ఉన్నా..మండలి ఎన్నికల్లో పోటీ చేస్తే నాలుగు జిల్లాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే అవకాశం ఉంటుందంటున్నారు కొందరు నేతలు. రాజకీయంగా హైదరాబాద్ తర్వాత అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో విజయం సాధించిన అంశాన్ని నేతలు గుర్తు చేస్తున్నారు.అయితే వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బైపోల్ ఓటమి బీఆర్ఎస్‌ను ఆలోచనలో పడేసిందంటున్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతూ వస్తే ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు వెళ్తాయోనన్న డైలమాలో ఉందట. అందుకే కరీంనగర్ గ్రాడ్యుయేట్ సీటులో పోటీపై ఎటూ తేల్చుకోలేకపోతుందట. పార్టీ అభ్యర్థిని అధికారికంగా ఖరారు చేసి సహకరిస్తే తప్ప పోటీ చేసేందుకు నేతలు ఆసక్తి చూపే అవకాశం లేనట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ దగ్గర ఈ అంశంపై కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్నా గులాబీ దళపతి తన నిర్ణయాన్ని మాత్రం ఇంకా స్పష్టం చేయలేదని తెలుస్తోంది.

# పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు

## - రూ.100 కు 15 రూపాయిలు చేరిన వడ్డీ

**నిజామాబాద్ :** వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేద లతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వ్యాపారుల వద్ద చేసిన అప్పులు సకాలంలో చెల్లించకున్నా, ప్రతినెలా చెల్లించాల్సిన వడ్డీ సమయానికి చెల్లించకపోయినా అప్పు తీసుకున్న వారికే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు.అప్పులు తీర్చకుండా ఇంట్లోని ఆడవాళ్ల బట్టలు విప్పదీసి నడిరోడ్డు మీద నిలబెడదామని పరుషంగా హెచ్చరిస్తున్నారు. కిడ్నాప్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలంటే ఎత్తుకెళ్లి పోతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అప్పులు తీసుకున్నాక వారికి సకాలంలో అప్పు తీర్చే అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక నానా తంటాలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపులకు తట్టుకోలేక, అప్పులు తీర్చే మార్గం లేక అవస్థలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి బయట పడే మార్గం లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారుమరి కొందరు వైట్ కాలర్ ప్రొఫెషన్ గా పన్నులు కడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు వారి బ్లాక్ మనీని కొందరు వ్యక్తులు ద్వారా వడ్డీ వ్యాపారంలో పెడుతున్నారు. వారి ద్వారా అవసరం ఉన్న వ్యాపారులు, సాధారణ వ్యక్తులకు అధిక వడ్డీలకు రుణాలిస్తున్నారు. అప్పుగా తీసుకున్న డబ్బులను వ్యాపారంలో పెట్టి సక్సెస్ అయితే అప్పు చేసిన డబ్బులతో బాగా సంపాదించి చేసిన అప్పులు తీర్చే స్తున్నారు. కానీ, విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్ధంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చి పోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు. అవసరానికి మరో మాట మాట్లాడకుండా అప్పులు తీసుకుంటున్నారు. ఇబ్బందుల్లో పడుతున్నారు. సాధారణంగా గ్రామాల్లో నూటికి రూ. 2 ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చే వారు. కానీ, ఎప్పుడైతే రిజిష్టర్ ఫైనాన్స్ లు వడ్డీ వ్యాపారం లోకి వచ్చాయో అప్పటి నుంచి వడ్డీ వ్యాపారులకు ఇది ఓ వరంగా మారింది. ఈ మధ్యకాలంలో మనుషుల ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం వడ్డీకి డబ్బులు బాకీ ఇచ్చేందుకు చాలామంది వెనకాడుతున్నారు. అవసరానికి అప్పులు చేసి సమయానికి అప్పు తీర్చే మార్గం లేక ఎగ్గొట్టే వారూ లేకపోలేదు.వడ్డీ వ్యాపారుల బాధితుల్లో హైదరాబాద్ కు చెందిన టాలీవుడ్ కు చెందిన ఒక నిర్మాత కూడా ఉన్నారు. వ్యాపారుల వేధింపులు భరించలేక ఆ నిర్మాత ఓ న్యూస్ ఛానల్ సీఈఓ తో కలిసి నిజామాబాద్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ, పోలీసులు ఈ విషయంలో బాధిత నిర్మాతకు న్యాయం చేయకపోగా, మధ్యే మార్గం తో వారితోనే ఒప్పందం చేసుకుని గడువు తీసుకుని అప్పు చెల్లించాల్సిందిగా సూచించారు. వడ్డీ వ్యాపారులను పోలీసులు సైతం ఏమీ చేయలేరనే వాస్తవం తెలిసి సదరు నిర్మాత ఆస్తులమ్మి అప్పులు తీర్చాడు. **ముగ్గురు ఆత్మహత్య...** వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే జక్రాన్ పల్లి మండలం అర్గుల్ కుంట రాజేష్ అలియాస్ ఇటుక బట్టి రాజేష్ (42) అనే యువరైతు అప్పులోళ్ళ వేధింపులు తట్టుకోలేక చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వ్యవస్థలోని లోపాలను కళ్లకు కట్టింది.కామారెడ్డిలో కూడా ఓ కుటుంబం వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైంది. తాజాగా ఓ కుటుంబం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అదృష్టవశాత్తు ఆ కుటుంబంలోని ఓ మహిళను స్థానికులు రక్షించినా, మిగతా సభ్యులు నీళ్లలో గల్లంతై మృతి చెందారు. చేసిన అప్పు తీర్చకపోతే ఆడవాళ్ల ఒంటి మీద బట్టలిప్పేస్తామని వడ్డీ వ్యాపారులు హెచ్చరించి, భయపెట్టడంతో ఆత్మాభిమానం దెబ్బ తిన్న ఆ కుటుంబం బతకడం చావడమే మేలనుకుంది. అందుకే ఆత్మహత్యే శరణ్యమని భావించి గోదావరి లో దూకేసింది. నిజామాబాద్ కు చెందిన ఓ పెట్రోల్ బంక్ వ్యాపారి కూడా కుటుంబంతో సహా విజయవాడలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నారు.

# వైభవంగా ముగిసిన చట్ పూజ వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్







**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మండలంలో చట్ పూజ వేడుకలు వైభవంగా ముగిశాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామ పరిధిలో గల చెరువు వద్ద జన్ సేవా సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై శివాలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం అనంతరం ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మహిళా భక్తులు ఉపవాస దీక్ష కొనసాగించి వారి భర్త ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సిరిసంపదలతో బాగుండాలని ఆకాంక్షిస్తూ వారు నివాసముండే సమీపంలోని చెరువులోకి సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయం నుంచి మరుసటి రోజు ఉదయం సూర్యుడు ఉదయించే వరకు చెరువులోనే నిలబడి పూజలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం జన్ సేవా సంగ్ నిర్వాకులు చట్ పూజలో పాల్గొనే వారు మూడు రోజులపాటు ఉపవాసం ఉంటారని అందుకు వారికి మరుసటి రోజు సెలవు రోజు ప్రకటించే విధంగా సహకరించాలని ఎంపీని కోరగా ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంగ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాండే, కపిరాజు సింగ్, సుజిత్ సింగ్, సంతోష్ పాండే, అశోక్ ప్రసాద్, దినేష్ రజాక్, అజయ్, శోభారాణి, బోలా సింగ్, నాగమణిలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడకం చాలా ప్రమాదం

## అమ్మే వారికి కఠిన శిక్షలు : తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్ పి సీతారాం

**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ )** డ్రగ్స్ వాడకం చాలా ప్రమాదమని డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్ పి పి సీతారాం అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయల గల సిఎంఆర్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం డ్రగ్ అబ్యూజింగ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ అనే అంశంపై తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వాడడం నేరమని డ్రగ్స్ ఇతరులకు అమ్మడం పెద్ద నేరమని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడడం వలన జరిగే దుష్ప్రభావాలను ఆయన విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. విద్యార్థులతో డ్రగ్స్ వాడకమునకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్న వాడుతున్న మీకు తెలిసినచో ఈ ఫోన్ నెంబర్ 8712671111 కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి హరిశ్చంద్రారెడ్డి, డి.ఎస్.పి సుబ్బరామిరెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, గోపి, మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, మేడ్చల్ జోన్ ఎసిపి బి. శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ సిఐ సత్యనారాయణ, సిఎంఆర్ విద్యాసంస్థల కార్యదర్శి గోపాల్ రెడ్డి, సీఈవో అభినవరెడ్డి, ప్రిన్సిపాల్ మేజర్ డాక్టర్ వి ఏ నారాయణ, డీన్ డాక్టర్ పి. రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తా: యశ్వంత్

**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలో కి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడతానని అంబర్ పేట నియోజకవర్గం బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యత్వం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా యశ్వంత్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలపడుతుందని రానున్న రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తానని యశ్వంత్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 8 మంది పార్లమెంటు సభ్యులను, 8 మంది శాసనసభ్యులను గెలిపించిన తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో తెలంగాణ బిజెపి పార్టీ ని అధికారంలోకి తీసుకురావడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, వెంకట స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శనివారం శ్రీశైలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



**అమరావతి** శనివారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం లో పర్యటిస్తారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలానికి సీ ప్లేన్ లో అయన వెళతారు. స్వామి అమ్మ వార్లను దర్శించుకుంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.

# పభుత్వ పాఠశాలలో మురికి తాగునీరు

## - స్కూలు తాగునీటి ట్యాంకులో కప్పలు,బల్లులు, బొద్దింకలు,కీటకాలు



**జోగులాంబ** మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులో కప్పలు, బల్లులు, బొద్దింకలు, కీటకాలు చనిపోయిన తాగునీటిని తాగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మల్దకల్ మండలంలోని అడవి రావుల చెరువు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన తాగునీటి ట్యాంకులో గత కొంతకాలంగా చనిపోయిన బల్లులు, కప్పలు,బొద్దింకలు, కీటకాలు చనిపోయిన తాగునీటిని విద్యార్థులు నిత్యం తాగుతున్నా పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం చూసి చూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు భోజనం సమయం మరియు భోజనం తర్వాత నిత్యం తాగునీరు త్రాగడం ద్వారా విద్యార్థులకు అస్వస్థతకు గురై ఏదైనా జరగరాని అపాయం జరిగితే దానికి బాధ్యత ఎవరిదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కీలక నేతలంతా మౌనం.. ఎందుకో

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ నేతలంతా మౌనరాగం ఎత్తుకున్నట్లు కనిపిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో అంతా కలిసికట్టుగా పోరాడగా, ప్రస్తుతం ఒక్కో నేత ఒక్కోలా స్పందిస్తున్నారు. అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతున్నదనే చర్చ జోరుగా సాగుతున్నది తెలంగాణలో బీజేపీ గతంలో కంటే బలంగా ఉంది. బీఆర్ఎస్ ఓటమి దరిమిలా ఇటు అసెంబ్లీ, ఇటు లోక్ సభ సీట్లను పెంచుకుంది. అయితే కీలక నేతలు మాత్రం కొంత సైలెంట్ గా ఉంటున్నారు. గతంలో కేసీఆర్ సర్కారుపై విశ్వరూపం చూపించిన నేతలు కూడా ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. ప్రస్తుత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో సహా నిజామాబాద్ ఎంపీ డీ అర్వింద్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రేవంత్ సర్కారు పై అసలు నోరు మెదపడం లేదు. తూతూ మంత్రంగా విమర్శలు గుప్పిస్తున్నా, అవి గతంలోలా మాత్రం లేవు. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ సర్కారు నడుస్తున్నదని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న పలు ఘటనల నేపథ్యంలో అసలు కీలక నేతలంతా స్పందించడం లేదు. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాత్రమే తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఏ విషయంలో కూడా బీఆర్ఎస్ కు మైలేజీ రాకుండా వారు విపరీత ప్రయత్నాలు చేస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులకు చెక్ పెట్టేందుకు బండి సంజయ్ నేరుగా రంగంలోకి దిగుతున్నట్లు కనిపిస్తున్నది.కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రిగా ఉన్న బండి సంజయ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా రాష్ట్ర సర్కారుపై విమర్శలు చేయడం లేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇక రేవంత్ సర్కారు విషయంలో మూసీ సుందరీకరణ, హైడ్రా, నిరుద్యోగుల పోరాటం అంశంలో మాత్రం బీఆర్ఎస్ కు మైలేజీ దక్కకుండా బీజేపీ కీలక నేత బండి సంజయ్ ప్రయత్నం చేశారు. ఆయన నేరుగా బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడారు. మూసీ సుందరీకరణ మంచిదంటూనే బాధితులకు న్యాయం చేశాకే చేపట్టాలని కోరారు. కిషన్ రెడ్డి, అర్వింద్ కూడా ఇదే రీతిలో మాట్లాడారు. కాంగ్రెస్ పై కంటే బీజేపీ పైనే ఎక్కువ విమర్శలు చేస్తున్నారు.ఇక పార్టీ ఎల్పీ నేతగా ఉన్న మహేశ్వర్ రెడ్డి మాత్రం రేవంత్ సర్కారు పై విరుచుకుపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారని, ఆయన పదవి కొద్ది రోజుల్లో ఊడడం ఖాయమని మరోసారి విమర్శించారు. ఇక రేవంత్ ను కలిసేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఇష్టం చూపడం లేదంటూ మరో బాంబు పేల్చారు. కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు ఒక అడుగు ముందుకేసి ఏకంగా రాహుల్ గాంధీ పై కూడా ఆయన విమర్శలు చేశారు. అసలు రాహుల్ కులం, మతం ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి మినహా మిగతా కీలక నేతలంతా అడపాదడపా మాత్రమే రాష్ట్ర సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే కాంగ్రెస్ తో బీజేపీ దోస్తీ చేస్తున్నదని బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నది. బడే భాయ్, చోటే భాయ్ బంధం అంటూ ఎద్దేవా చేస్తున్నది. తెలంగాణలో రేవంత్ సర్కారుకు నరేంద్ర మోదీ సర్కారు ఆశీస్సులు ఉన్నాయంటూ చెబుతున్నది. ఏదేమైనా తెలంగాణలో ఎవరిస్థాయిలో వారు నాటకాన్ని రక్తికట్టిస్తున్నారు. అసలు ఎవరు ఎటువైపు ఉన్నారో అర్థం కాక జనాలు మాత్రం గొణుక్కుంటున్నారు. ఏదేమైన మిగతా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారులను నడిపిస్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# కుక్కలకు స్టెరిలైజేషన్ కోసం అంతా రెడీ

**అదిలాబాద్ :** రాష్ట్రంలో 144 మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 2.40లక్షల కుక్కలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు లక్ష కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వీధి కుక్కల జనన నియంత్రణకు, రేబీస్ నివారణకు రాష్ట్రవ్యాప్తంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కుక్కలను స్టెరిలైజేషన్ కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. 100 మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణకు ఏదో ఒక రూపంలో కార్యక్రమాలు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. 144 మున్సిపాలిటీల్లో 80 కేంద్రాల్లో అనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్లు ఉన్నాయి. మిగిలిన 62 కేంద్రాల్లో ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫాబాద్, నిర్మల్ కేంద్రాల్లో ఏబీసీసెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయి. షాద్ నగర్, సిరిసిల్ల మున్సిపాలిటీల్లో పోర్టబుల్ ఏబీసీ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఆపరేషన్ కార్యక్రమాలు చేపడుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని కందిలో ప్రభుత్వ వెటర్నరీ హస్పిటల్ ను అక్కడి అధికారులు వినియోగించుకుంటున్నారు. కుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.రోడ్లపైన ఆహార పదార్థాలను విసిరేయడం, చెత్త పేరుకుపోవడంతోనే కుక్కల బెడద తీవ్రమవుతోంది. మున్సిపాలిటీల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. కుక్కల బెడద కూడా తగ్గుతుంది. పట్టణం పరిశుభ్రంగా ఉంటే సకల సమస్యలు పరిష్కారమైనట్టే' అని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే లక్ష్యంతో పని చేయాలని నిర్ణయించారు. పట్టణాల్లో వీధి కుక్కల బెడద తగ్గించడంతోపాటు కుక్క కాటులపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 'రేబీస్ ఫ్రీ తెలంగాణ× లక్ష్యంతో పని చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది.కుక్కల నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. బ్లూక్రాస్ సొసైటీ, స్వతంత్ర సొసైటీ, అనిమల్ వెల్ఫేర్ సొసైటీ, నవోదయ వెటర్నరీ సర్వీసెస్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఆపరేషన్లు చేయడం, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది. రేబీస్ నివారణకు తీసుకోవాల్సిన చర్యల్లో ఎన్జీఓలను కూడా భాగస్వాములను చేయనున్నారు.కుక్కల నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలి.

కుక్కల పట్టుకోవడానికి శిక్షణ పొందిన కార్మికులు, పట్టుకోవడానికి సామాగ్రి, వాటిని తరలించడానికి వాహనాలు కచ్చితంగా ఉండాలి. పట్టుకున్న కుక్కలను ఏబీసీ సెంటర్ తరలించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం, తర్వాత వాటికి అవసరమైన ఆహారాన్ని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. నిధుల కొరత కారణంగా కొన్ని మున్సిపాలిటీల్లో చేయలేకపోతున్నారు. అయితే సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీల సేవలను వినియోగించుకోవాలని ఆయా పట్టణాలకు పురపాలక శాఖ సూచించింది. ముఖ్యంగా ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు సమీపంలో దూరంలోనే ఎక్కువగా ఉన్నాయి. దీంతోపాటు జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యలయాలకు సమీపంలోనే ఉన్న మున్సిపాలిటీలు ఏబీసీ సెంటర్ల సేవలను వినియోగించుకునే అవకాశముంది. ఇతర రాష్ట్రాల పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణ, స్టెరిలైజేషన్, రేబీస్ నివారణ కార్యక్రమాలు మెరుగ్గా ఉన్నాయని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో

# ముందస్తు అరెస్టులు

**యాదాద్రి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం నార్కట్ పల్లిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను ముందస్తు అరెస్ట్ చేసారు. గత కొద్ది రోజులుగా అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఉద్యమం చేస్తుండడం తెలిసిందే. రేవంత్ పర్యటనను అడ్డుకుంటారన్న సమాచారంతో ముందస్తు అరెస్ట్ చేసారు. రామన్నపేట ,చిట్యాల, నార్కెట్పల్లి మండలాల్లో పలువురు బి ఆర్ ఎస్ నేతలు, ప్రజా సంఘాల నేతలను కుడా పోలీసులు అరెస్టు చేసారు.

# అర్ధరాత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మానవత రాయ్**

**హైదరాబాద్** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నవంబర్ 8 న అర్ధరాత్రి నుంచి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవత రాయ్ ఆధ్వర్యంలో ఓయూ నుండి పలువురు విద్యార్థి నిరుద్యోగులు బయలుదేరి తార్నాక మెట్టుగూడ గాంధీ హాస్పిటల్ వద్ద చలిలో దుప్పట్లు లేకుండా నిద్రిస్తున్న200 మంది అభాగ్యులకు గురువారం అర్ధరాత్రి రగ్గులు పంపిణీ చేశారు.

# సర్వే అనుమానాలను నివృత్తి చేయాలి

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కుల గణన సర్వే పై బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వేకు తమ పార్టీ మద్దతు ఉంటుందని కానీ బీసీ, ఎస్.సి, ఎస్.టీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కులగణనకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్వేకు సంబంధించి ప్రజల్లో నేతల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంతో పాటు క్యాబినెట్ పైన ఉందన్నారు.

సర్వే పేరిట 76 ప్రశ్నలతో కూడిన వివరాలను అడుగుతున్నారని ఆదాయం ఎక్కువగా ఉంటే తెల్ల రేషన్ కార్డు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను తీసేసే విధంగా సర్వే ఉంటే మాత్రం సహించేది లేదని వ్యాఖ్యానించారు. హడావిడిగా సర్వే పూర్తి చేయాల్సిన అవసరం లేదని సమయం తీసుకొని సర్వే ని పూర్తి చేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమగ్ర సర్వే లో తప్పుల తడాఖా.?

- వివరాలు సేకరించడంలో కొంతమంది మహిళలు విఫలం.?
- రాయడానికి రాకున్నా సర్వేకు వినియోగించుకుంటున్న వైనం.?
- మహిళా సంఘ సభ్యురాళ్ళ తో సమగ్ర కుటుంబ సర్వే
- ప్రతి కార్యక్రమానికి మహిళా సంఘాలను వాడుతున్న ప్రభుత్వాలు
- పేర్లు, ఫోన్ నెంబర్లు తప్పుగా రాస్తున్నారని ప్రజల ఆరోపణలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళా సంఘాలను ఇటు రాజకీయ నాయకులు అటు ప్రభుత్వాలు స్వార్థం కోసం వాడుకోవడం తప్ప వాళ్లకు చేసింది ఏమీ లేకుండా పోతుంది. అధికారంలో ఉన్న పార్టీ సభలకు, ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలకు, ముఖ్యంగా మహిళా సంఘాలను ఉపయోగించుకోవడం ప్రభుత్వాలకు ఆనవాయితీగా మారుతోంది. గత ప్రభుత్వాల పాలనలో కూడా పార్టీ సభలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం మహిళా సంఘాలను ఉపయోగించారు. కొన్ని కార్యక్రమాలకి మహిళా సంఘాలను ఉపయోగించి వారి కి డబ్బులు చెల్లిస్తే చేయూత గా ఉంటుంది కానీ అన్ని కార్యక్రమాలకు వీరిని ఉపయోగించడం ఎంతవరకు సమంజసమో అధికారులు, పార్టీల నాయకులు ఆలోచించాలి. వీరిని ఉపయోగించుకుంటున్న పార్టీలు గానీ మున్సిపల్ అధికారులు గానీ వీరికి డబ్బులు చెల్లించడానికి రోజుల తరబడి జాప్యం చేస్తారని డబ్బులు ఇస్తారో ఇవ్వరో అన్న గ్యారెంటీ ఉండదని మహిళా సంఘాల నాయకురాళ్ల విమర్శలు ఉన్నాయి. స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి మహిళా సంఘాలను ఇలా వాడుకోవడం ప్రభుత్వాలకు ఆనవాయితీగా మారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.



తెలంగాణల ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు సర్వే నిర్వహించిన అధికారులు. ఒక్కొక్క అధికారి కి 10 ఇళ్ళ ను సర్వే కి కేటాయించారు. సర్వేలో భాగంగా కుటుంబం లో ఉన్న యజమాని పేరు మొబైల్ నెంబరు సేకరించి వాటిని సర్వే గోడపత్రిక పై రాశి గోడకు అంటించారు. ఈ సర్వేలో ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కు, వీరితో పాటుగా మహిళా సంఘాల సభ్యురాళ్ళు పాల్గొన్నారు. సర్వేలో ముఖ్యంగా కొంతమంది మహిళా సంఘ సభ్యురాళ్లకి సరిగా రాయడాని కే రావడం లేదని దానివల్ల సర్వేలో తప్పులు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. సర్వే వివరాలు సేకరించడానికి కేటాయించబడిన మహిళా సంఘ సభ్యురాలు కొంతమంది మొబైల్ నెంబర్లు తప్పుగా రాయడం ఉదాహరణకి 80 స్థానం లో 08 రాయడం, కుటుంబ సభ్యుల ఇంటిపేర్లు సరిగా రాయలేకపోవడం లాంటి తప్పులు చేస్తున్నారని, కళ్ళ ముందు రాయడంలో తప్పులు దొర్లడం జరుగుతున్నాయనీ వీటివల్ల కుటుంబ సభ్యుల పేర్లు గాని వివరాలు గాని పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమంలో వీరిని ఉపయోగించడం ఎంతవరకు సమంజసమో అధికారులు ప్రభుత్వం పునరాలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

# మేఘా కృష్ణారెడ్డి చుట్టూ తెలంగాణ రాజకీయం

## - సన్నిహితుడిపైనే బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు ఎందుకు.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేఘా కృష్ణారెడ్డి అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు ఉండరు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని బడా బడా కాంట్రాక్టులు ఆయన కంపెనీలే చేస్తుంటాయి. తెలంగాణలో కాళేశ్వరం అయినా ఏపీలో పోలవరం అయినా మేఘా ఇంజినీరింగే కాంట్రాక్టర్. ఇవి అతి భారీ ప్రాజెక్టులు. కింది స్థాయి వరకూ కొన్ని వేల కాంట్రాక్టులు ఆయన సంస్థకు దక్కి ఉంటాయి. ఇలా తెలుగు రాష్ట్రాల ఆర్టీసీల్లో తిరిగే ఎలక్ట్రిక్ బస్సులు అన్నీ ఒలెక్ట్రాకు చెందినవి. ఇది మేఘా గ్రూప్ కంపెనీనే. ఇంకా అనేక విభాగాలు ఉన్నాయి. కానీ ఆయన ఎప్పుడూ రాజకీయాల్లో జోక్యం చేసుకోలేదు. కానీ ఎవరు అధికారంలో ఉంటే వారికి ప్రతీపాత్రుడు.

### - బీఆర్ఎస్‌కు అత్యంత సన్నిహితునిగా గుర్తింపు

తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉంది. మేఘా ఇంజినీరింగ్ కంపెనీ ఎన్నో కాంట్రాక్టులు చేపట్టింది. ఇంకా చెప్పాలంటే ప్రాజెక్టుల రీ డిజైనింగ్ పనులన్నీ మేఘా కంపెనీకే దక్కాయి. కాళేశ్వరం లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టు. ఇందులో సింహ భాగం మేఘా కంపెనీనే చేసింది. ఇతర ప్రాజెక్టులు కూడా ఆ సంస్థకే దక్కాయి. బాగా పని చేస్తున్నారని ఓ సారి కేసీఆర్ సన్మానం కూడా చేశారు. అందుకే విపక్ష నేతలు చాలా సార్లు మేఘా కంపెనీకి తెలంగాణను దోచి పెడుతున్నారని ఆంధ్రా కాంట్రాక్టర్ కు దాసోహం అయ్యారని ఆరోపించేవారు. మేఘాను ఈస్టిండియా కంపెనీగా పేర్కొనేవారు.

### - బీఆర్ఎస్‌కు రెండు వందల కోట్లకుపైగా ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చిన మేఘా

మేఘా కంపెనీ బీఆర్ఎస్‌కు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చింది. ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలతో వెలుగులోకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లలో మేఘాతో పాటు అనుబంధ కంపెనీలు అత్యధికంగా విరాళాలు ఇచ్చిన పార్టీల్లో రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో బీజేపీ ఉంది. బీజేపీ విషయం పక్కన పెడితే ఓ ప్రాంతీయ పార్టీకి భారీగా కాంట్రాక్టులు దక్కించుకున్న కంపెనీ రూ. రెండు వందల కోట్ల వరకూ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఇవ్వడం విమర్శలకు దారితీసేదే. అది బీఆర్ఎస్ పార్టీతో మేఘా ఇంజినీరింగ్ యజమానులకు ఉన్న సాన్నిహిత్యం అనుకోవచ్చు.

### - ఇప్పుడు మేఘా కంపెనీపై బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు

తాము అధికారంలో ఉన్నప్పుడు తమకు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన కంపెనీపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. దీనికి కారణం ఏమిటో స్పష్టంగా తెలియదు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో చేపడుతున్న ఓ ప్రాజెక్టును మేఘా, రాఘవ సంస్థలు కలిసి చేజిక్కించుకున్నాయి. ఈ రాఘవ సంస్థ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిది. తర్వాత హైదరాబాద్‌కు నీరందరించేలా చేపడుతున్న గోదావరి ఫేజ్ టు, మూసి ప్రాజెక్టులపై ఇంకా టెండర్లు ఖరారు కాలేదు. అసలు టెండర్లే పిలవలేదు. అయినప్పటికీ ఆ సంస్థకే టెండర్లు ఇస్తారని తాము వచ్చాక సంతకాలు చేసిన అధికారుల్ని జైలుకు పంపుతామని కేటీఆర్ హెచ్చరిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి మేఘా కృష్ణారెడ్డి కూడా ఆ పార్టీతో సన్నిహితంగా ఉంటున్నారు. ఒక వేళ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆయన హవా కొనసాగేది. బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసేవారు కాదు. మొత్తంగా చూస్తే మేఘా కృష్ణారెడ్డి ఎవరు అధికారంలో ఉంటే వారికి సన్నిహితమయ్యే ట్రిక్స్ అన్ని బాగా వంటబట్టించుకున్నారన్న సెటైర్లు రాజకీయవర్గాల్లో వినిపిస్తున్నాయి.

# అరెస్ట్‌కు మానసికంగా సిద్ధం అయిన కేటీఆర్

## - కాంగ్రెస్ ఆటంబాంబు ఈ సారి పేలడం ఖాయమేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అరెస్టులకు భయపడబోనని రెండు నెలలు జైల్లో పెట్టిన యోగా చేసి ఫిట్‌గా తయారయ్యి పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. గత వారం రోజుల నుంచి కేటీఆర్ ఏదో ఓ సందర్భంలో అరెస్టుల గురించి మాట్లాడుతున్నారు. ఆయనకు తనను అరెస్టు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం అందిందేమో కానీ.. మంత్రి పొంగులేటిపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాను జైలుకెళ్లడం ఏమో కానీ పొంగులేటి వెళ్తాడని మండి పడుతున్నారు. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశారు. లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు అరెస్టు చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా అరెస్టు చేస్తే జైలుకెళ్లేందుకు సిద్ధమేనని అంటున్నారు.

### - ఫార్ములా ఈ రేస్ కంపెనీకి రూ.55 కోట్లు తరలింపుపై కేసు

ఫార్ములా ఈ కార్ కేసు విషయంలో జరిగిన రూ. 55 కోట్ల గల్లంతు వ్యవహారంలో తనను అరెస్టు చేస్తారని కేటీఆర్ మానసికంగా ప్రిపేర్ అయిపోతున్నారు. ఫార్ములా ఈ రేసు కోసం తాము నిర్వహణ సంస్థకు రూ. 55 కోట్లు ఇచ్చామన్నది నిజమేని అయితే అది ప్రభుత్వ నిర్ణయం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసం ఆ రేసు నిర్వహించామన్నారు. అంతకు ముందు స్పాన్సర్ చేసిన గ్రీన్ కో కంపెనీ రెండో విడత స్పాన్సర్ చేయలేదని.. అందుకు నిర్వహణ ఖర్చును తామే భరిస్తామని నిర్వహణ కంపెనీకి చెప్పామన్నారు. అందులో భాగంగానే రూ. 55 కోట్లు బదిలీ చేశామన్నారు. ఈ రేసును క్యాన్సిల్ చేసినందునకు.. రేవంత్ రెడ్డిపైనే కేసులు పెట్టాలన్నారు.

### - ఇప్పటికే ఏసీబీ విచారణ

అసలు ఈ వివాదంలో ఆరోపణలు చాలా తీవ్రంగా ఉన్నాయి. రూ. 55 కోట్లు విదేశీ కంపెనీకి బదిలీ చేశారు కానీ దానికి సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు బయటకు వెళ్లాలంటే చాలా ప్రాసెస్ ఉంటుంది కానీ హెచ్ఎండీఏ నిధులను బదిలీ చేయడానికి కనీసం చిన్న అనుమతి కూడా ఎవరూ ఇవ్వలేదని తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయం అని కేటీఆర్ చెబుతున్నా కేబినెట్‌లో కనీసం నిర్ణయం తీసుకోలేదని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే కేటీఆర్ చెబితేనే బదిలీ చేశామని నాటి కీలక అధికారి అర్వింద్ కుమార్ స్పష్టమైన వివరణ ప్రభుత్వానికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఏసీబీ త్వరలో నోటీసులు జారీ చేస్తుందని ప్రచారం జరుగుతున్న సమయంలో అరెస్టుకు తాను సిద్ధమని కేటీఆర్ అంటున్నారు.

### - గవర్నర్ అనుమతి తీసుకున్నారా.?

కేటీఆర్ మాజీ మంత్రి. మంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనుల వల్ల ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి కూడా తప్పనిసరి. ఇప్పటికే గవర్నర్ కు ఏసీబీ అధికారులు



అరెస్టు అనుమితి కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. గవర్నర్ వైపు నుంచి ఇంకా అనుమతి వచ్చిదో రాలేదో తెలియదు. కానీ గవర్నర్ర తో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం మంచి సంబంధాలు మెయిన్‌టెయిన్ చేస్తోంది. అందుకే కేటీఆర్ రాజ్ భవన్‌లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

### ఢిల్లీలో మరింత అధ్వానంగా

# గాలిలో నాణ్యత

## - పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

# కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

## - మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రెడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati